
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
ఆదివారం, 3 ఆగస్టు 2025

స.హ. చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

- ప్రతీ కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి
- ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు
- ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు

6



రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్



ఓ మై ఫ్రెండ్

ఎన్నటికి వీడని.. విడువని బంధం స్నేహం

స్నేహితుడు... ఓ శ్రేయోభిలాషి.. మార్గదర్శి.. దిక్సూచి..
ఆపదలో ఆదుకునే ఆప్తుడు.. దిశానిర్దేశం చేసే నేర్పరి..
స్నేహమంటే స్వార్థం లేని ప్రేమ.. వెలకట్టలేని అప్యాయత..
తడికన్నులను తుడిచే బంధువు.. ఒడిదుడుకులలో నిలిచే
నేస్తం.. బతుకు తీపి బాటలో తానో మధుర స్వప్నం..
రక్తసంబంధం లేకున్నా.. అమ్మ ఒడిలో లేని పాశాన్ని..
జన్మకంతా పంచుతుంటూ.. ఓడిపోతే వెన్నుతట్టి..
గెలిస్తే తల నిమిరి.. చివరికి తానే ఓ సమస్తం..
ఆబంధం శాశ్వతం.. సువర్ణాక్షర లిఖితం.

7

- ఖమ్మం ఖానాపురంహవేలి, ఆంధ్రజ్యోతి



పవిత్రోత్సవాల నిర్వహణ దృశ్యం (ఫైల్)

భద్రాద్రిలో రేపటి నుంచి పవిత్రోత్సవాలు

5 నుంచి 9వ తేదీ వరకు నిత్య కల్యాణాల నిలిపివేత

భద్రాచలం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో సోమవారం నుంచి పవిత్రోత్సవాలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రం పవిత్ర గోదావరి నది నుంచి పవిత్ర జలాల నుంచి తీసుకొచ్చిన తీర్థబిందెతో పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఈ సమయంలో ఆచార్య, బ్రహ్మ , రుత్వికులకు, వేద పారాయణ దారులకు దేవస్థానం అధికారుల ద్వారా దీక్షా వస్త్రాలను అందజేస్తారు. మంగళవారం అష్టోత్తర శత కలశావాహన, అగ్ని ప్రతిష్ఠాపన, సాయంకాలం పవిత్రాధివాసం నిర్వహించనున్నారు. బుధవారం శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించనున్నారు. ఇదే సమయంలో మధ్యాహ్నం 12 గంటకు పవిత్రారోపణ గావించనున్నారు. గురు, శుక్రవారాల్లో నిత్య హోమాలు, వేద పారాయణం నిర్వహించనున్నారు. శనివారం పూర్ణాహుతి, పవిత్రాల ఉద్వాసన, మహాకుంభ ప్రోక్షణ గావించనున్నారు. ఇదిలా ఉండగా పవిత్రోత్సవాల సందర్భంగా మంగళవారం నుంచి శనివారం వరకు ఆలయంలో నిర్వహించే నిత్య కల్యాణాలను నిలిపివేయనుండగా.. 10వతేదీ నుంచి నిత్యకల్యాణాలను పునరుద్ధరించనున్నారు.



భద్రాద్రి ఈవో

రమాదేవి బదిలీ

- రవాణా శాఖలోని ఓ విభాగానికి స్థానచలనం
- ఇటీవలే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి

భద్రాచలం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి బదిలీ అయ్యారు. గత నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖలోని డిప్యూటీ కలెక్టర్లకు ఉద్యోగోన్నతి కల్పించగా.. రమాదేవికి స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ క్రమంలో జీవో నెం.309 ద్వారా రాష్ట్రంలోని 12మంది రెవెన్యూ అధికారులకు చేసిన బదిలీల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర రవాణాశాఖలోని ఓ విభాగానికి రమాదేవిని బదిలీ చేయగా.. ఆమె ఏ విభాగానికి బదిలీ అయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. భద్రాచలం దేవస్థానం ఈవోగా 2023 ఫిబ్రవరి 16న పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు చేపట్టిన రమాదేవి అనంతరం రెగ్యులర్ ఈవోగా కొనసాగారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు భద్రచలం ఆర్డీవోగా ఉన్న కె.దామోదర్‌రావును దేవాదాయ శాఖ విభాగానికి కేటాయిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో దామోదర్‌రావు భద్రాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది.

కిస్తీ కట్టకుంటే వేలమే!

- వేలానికి సిద్ధంగా పంచాయతీ ట్రాక్టర్లు
- రుణ వాయిదాల చెల్లింపునకు నిధులు కరువు
- నిరర్థకంగా బ్యాంకు ఖాతాలు
- నెలల తరబడి ఆగిన చెత్త సేకరణ, పారిశుధ్య పనులు



(ఫైల్)

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు గత ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్లు ప్రస్తుతం వేలానికి సిద్ధంగా ఉన్నాయా!? ప్రతీ నెల ట్రాక్టర్ల కిస్తీలు చెల్లించక పోవడమే ఇందుకు కారణమా!? అంటే అవుననే సమాధానం చెప్పాలి. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరిసేలా పల్లె రూపురేఖలు మార్చాలన్న ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది.

ఎర్రుపాలెం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రధానంగా పచ్చదనం, పారిశుధ్య నిర్వహణకు సంబంధించి చట్టంలో పటిష్ఠ నిబంధనలు పొందు పరిచింది. ఇందులో భాగంగా 60 రోజుల ప్రణాళికతో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది. ఈ ప్రణాళికలో పవర్ వీక్, హరితహారం వంటి కార్యక్రమాలు కార్యరూపం దాల్చాయి. ప్రతీ గ్రామంలో డంపింగ్ యార్డు నిర్మాణం, చెత్తాచెదారం కనిపించకుండా పారిశుధ్య పనులు, మురుగుకాలువలు శుభ్రం చేయడం వంటివి చేశారు. హరితహారంలో భాగంగా గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేయడంతో పాటు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని.. నాటిన మొక్కలు 85 శాతం కంటే తక్కువగా బతికితే సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకునే వెసులుబాటును పంచాయతీరాజ్ చట్టంలో కలిపించారు. పంచాయతీల్లో పరిశుభ్రతే లక్ష్యంగా చెత్త సేకరణ కోసం పారిశుధ్య నిర్వహణ, పచ్చదనంతో పాటు పంచాయతీ రవాణా అవసరాలకు ఉపకరిస్తుందని ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ట్రాక్టర్‌తో పాటు నీళ్ల ట్యాంకర్‌ను సమకూర్చాలని, గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్‌తో పాటు ట్రక్కు, ట్యాంకర్లను తీసుకున్నారు. వాటితో చెత్త సేకరణతో పాటు మొక్కలకు నీటిని సరఫరా చేశారు. తద్వారా ప్రైవేటు ట్రాక్టర్లకు కిరాయి చెల్లించే భారం తప్పడంతో పాటు హరితహారం మొక్కలకు నీరు పోయడం ద్వారా ఈజీఎస్ పథకం నుంచి పంచాయతీలకు ఆదాయం సమకూరింది. పాలకవర్గాలు ఉన్న సమయంలో ట్రాక్టర్ కిస్తీలతో పాటు నిర్వహణ కూడా సక్రమంగా ఉండేది. అయితే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిశాక.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత పంచాయతీలకు నిధులు రాకపోవడంతో వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. చివరకు ట్రాక్టర్ల మరమ్మతులు చేయించలేక అధికారులు చేతులెత్తేశారు.

జప్తునకు సిద్ధంగా వాహనాలు

ఎర్రుపాలెం మండలంలో 2021లో 31 పంచాయతీల్లో.. 31 ట్రాక్టర్లకు గాను 15 ట్రాక్టర్ల కొనుగోళ్లను బ్యాంకు లోన్ ద్వారా లావాదేవీలు పూర్తిచేశారు. మిగిలిన 16 ట్రాక్టర్లకు లోన్లు ఇచ్చిన బ్యాంకర్లు.. ప్రస్తుతం వాటికి కిస్తీలు కట్టడం లేదని ఇప్పటికే పలు మార్లు నోటీసులు జారీ చేశారు. వీటిలో కొత్తపాలెం, రామాపురం, మొలుగుమాడు, రాజుపాలెం, జమలాపురం గ్రామాలకు సంబంధించి బ్యాంకర్లు రెండు నెలల క్రితమే ట్రాక్టర్లను జప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే జిల్లా ఉన్నతాధికారుల హామీతో బ్యాంకర్లు జప్తుకు వెనక్కి తగ్గారు. మండలంలోని గట్లగౌరారం, జమలాపురం, కంద్రిక, కాచవరం, కొత్తపాలెం, లక్ష్మీపురం, మీనవోలు,మొలుగుమాడు, నర్సింహాపురం, పెద్దగోపవరం, రాజులదేవరపాడు, రాజుపాలెం, రామాపురం, తెల్లపాలెం, వెంకటాపురం, విద్యానగర్(భీమవరం హరిజనవాడ) గ్రామాల్లో తెల్లపాలెం మినహా అన్ని పంచాయతీల్లో ట్రాక్టర్ల కిస్తీలు కట్టకపోవడంతో.. బ్యాంకర్లు ఆయా బ్యాంకు ఖాతాలను నిరర్థక ఖాతాలుగా నిర్ధారించారు. వీటికి సంబంధించి గత ఏడాది అక్టోబరు నెలలో ట్రాక్టర్ల నెలవారి కిస్తీ చెల్లింపునకు రూ.5,30,806 లకు పంచాయతీల నుంచే చెక్కులు జారీ చేసినా.. నిధులు లేక అవి ట్రెజరీలోనే (మిగతా 8వ పేజీలో)



ఉపాధ్యాయుల

పదోన్నతులకు బ్రేక్

- బదిలీల తర్వాతే పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టులో కేసు
- మంగళవారానికి వాయిదా

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయుల పదోన్నతులకు బ్రేక్ పడింది. బదిలీల తర్వాత పదోన్నతులు ఇవ్వాలని కోరుతూ కొందరు ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించడంతో.. బ్రేక్ పడినట్లైంది. ఇప్పటికే రాష్ట్ర విద్యాశాఖ ఉపాధ్యాయుల పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయగా.. హైకోర్టు ఈ కేసును మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో ఎంతోకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశ మిగిలింది. పదోన్నతుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 3,867మందికి ప్రయోజనం కలగనుండగా.. భద్రాద్రి జిల్లాలో 206మందికి పదోన్నతికి వీలు కలుగుతుంది. ఈ క్రమంలో మంగళవారం హైకోర్టు ఇచ్చే తీర్పుపై పదోన్నతుల ప్రక్రియ ఆధారపడింది. గతంలో పదోన్నతులపై సుదూర ప్రాంతాలకు వెళ్లి పని చేస్తున్న వారికి, కొత్త పదోన్నతుల వల్ల నష్టం జరుగుతుందని పలువురు ఉపాధ్యాయులు అంటున్నారు. కొత్తగా పదోన్నతి పొందిన వారు దగ్గరలో ఉన్న ఖాళీలు కోరుకునే అవకాశం ఉంటుంది. ఎప్పటి నుంచో దూరంగా పని చేస్తున్న తమకు అన్యాయం జరుగుతుందనే విషయమై పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల్లో గతంలో కొందరు (మిగతా 6వ పేజీలో)

సేవలు మెండుగా

అన్నదాతలకు అండగా

ఆర్థిక చేయూతనిస్తున్న చింతకాని సొసైటీ

7



- గిట్టుబాటు ధరలకు పంటల కొనుగోలు
- జిల్లాలో ఉత్తమ సహకార సంఘంగా గుర్తింపు

భద్రాద్రి ఇన్‌చార్జ్ డీఈవో

నియామక బాధ్యత కలెక్టర్‌దే..

పూర్తిస్థాయి అధికారి లేక కుంటుపడుతున్న విద్యావ్యవస్థ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి):భద్రాద్రి జిల్లాకు ఇన్‌చార్జ్ విద్యాశాఖాధికారి నియామక బాధ్యతను కలెక్టర్‌కు అప్పగిస్తూ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నవీన్ నికోలస్ ఆదేశాలు జారీ చేశారు. ఇన్‌చార్జ్ డీఈవోగా ఉన్న ఎం.వెంకటేశ్వరచారి జూలై 31న ఉద్యోగ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే భద్రాద్రి కొత్తగూడెంలో ఐదేళ్లుగా ఇన్‌చార్జ్ డీఈవోలతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఈ పోస్టులో వచ్చిన వారికి నూతన విద్యా విధానం, కరికులం, అడ్మినిస్ట్రేషన్, అకాడమిక్, పరీక్షలపై సరైన అవగాహన లేకపోవడం విద్యా శాఖకు శాపంగా మారింది. ఇన్‌చార్జ్‌లుగా వచ్చిన ఇతర శాఖల అధికారులు తమ శాఖతో పాటు విద్యాశాఖపై దృష్టి పెట్టడం కొంత వరకు కష్టతరమే. విద్యాపరంగా జిల్లా అభివృద్ధి చెందాలంటే విద్యాశాఖపై పట్టున్న అధికారులను నియమించాల్సి ఉంటుంది. విద్యాశాఖలో నిత్యం నూతన పోకడలు, ఉపాధ్యాయ, విద్యార్థి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. గతంలో ఇన్‌చార్జ్ డీఈవోగా ఉన్న సమయంలో కార్యాలయ సిబ్బంది తమకు ఇష్టం వచ్చిన రీతిలో రాకపోకలు చేయడంతో.. సిబ్బంది హాజరు పట్టికను కలెక్టర్ కార్యాలయంలో ఉంచేవారు. ఇన్‌చార్జ్‌లుగా వచ్చినవారు కార్యాలయంలోని కొందరి సిబ్బంది సహకారం తీసుకోవడం వల్ల మిగతా సిబ్బందికి తమకు సంబంధం లేని విధంగా వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. ఇన్‌చార్జ్ డీఈవోగా విద్యాశాఖకు సంబంధించిన వారిని నియమిస్తే విద్యా వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖల అధికారులతో సమన్వయం చేసుకునే అధికారిని ఇన్‌చార్జ్ డీఈవోగా నియమించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

'సిందూర్'ను రాజకీయ ప్రయోజనాలకు

వాడుకుంటున్నారు..

- మైనార్టీలపై దాడులను ప్రోత్సహిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్
- సీతారామ ద్వారా ఉమ్మడి జిల్లాకు సాగునీరు అందించాలి
- 'స్థానిక' ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం ఆపరేషన్ సిందూర్‌ను వాడుకుంటోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. దేశంలో మైనార్టీలపై దాడులను ప్రోత్సహించే విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ప్రయత్నాలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. శనివారం మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిహార్‌లో ఓటర్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం మైనార్టీల ఓట్లను తొలగిస్తోందన్నారు. ఓటర్ల తొలగింపుపై సుప్రీంకోర్టు సైతం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా పని చేసే శక్తులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవుల ఓట్లను తొలగించడం ద్వారా తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ఆగడాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్, పాక్ యుద్ధంలో ఎంతమంది ఉగ్రవాదులు హతమయ్యారో కేంద్రం లెక్క చెప్పలేకపోతుందన్నారు. యుద్ధాన్ని తానే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న (మిగతా 6వ పేజీలో)



ఆస్పత్రిని సీజ్ చేస్తున్న వైద్యాధికారులు (ఫైల్)

నీతిని మరిచారు.. గోల్‌మాల్ చేశారు!

- సీఎంఆర్ఎఫ్ నిధుల్లో అక్రమాలు
- మార్వెల్ ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్యాధికారులు
- గతంలోనూ జిల్లాలోని 10 ఆస్పత్రుల్లో అక్రమాలు
- కోర్టును ఆశ్రయించి దర్జాగా వైద్య వ్యాపారం

6

నెలరోజులుగా సరిగ్గా భోజనం పెట్టడం లేదు



- భద్రాద్రి జిల్లా చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆవేదన
- విచారణ నిర్వహించిన అధికారులు.. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

7

పాఠశాలలో జరిగిన విషయంపై గిరిజన సంక్షేమ అధికారుల నుండి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జారే

భద్రాద్రి జిల్లాకు సంపూర్ణత అభియాన్ అవార్డు

గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్



గవర్నర్ నుంచి అవార్డును స్వీకరించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డుకు భద్రాద్రి జిల్లా ఎంపికైంది. వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి అయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ సందర్భంగా శనివారం రాజ్‌భవన్‌లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్.. కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమంలాంటి ఆరు ముఖ్య సూచికలపై 100శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టగా.. భద్రాద్రి జిల్లా ఈ ఆరు సూచికల్లో మూడుసూచికలపై నూరు శాతం సంపూర్ణత సాధించిందన్నారు. అంతేకాక గుండాల మండలం బ్లాక్‌స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌ల్లో అగ్రస్థానంలో నిలిచిందని, నీతి అయోగ్ బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లాస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెంను అవార్డు కోసం ఎంపిక చేశామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజల చొరవకు దక్కిన గుర్తింపుగా పేర్కొన్నారు. ప్రతీ గ్రామానికి అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్నిశాఖలు సమన్వయంతో పని చేశాయని, ప్రతీ సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ముందుగానే ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

» ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు



సమాచారహక్కు చట్టం బోర్డును పరిశీలిస్తున్న ఆర్టీఐ కమిషనర్

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): సమాచారహక్కు చట్టాన్ని ప్రతీ కార్యాలయంలో పక్కాగా అమలుచేయాలి... 4(1)బీ వివరాలు ఖచ్చితంగా ప్రదర్శించాలని ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టీఐ సంబంధిత రిజిస్టర్‌లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొంతకాలంగా నిర్లిప్తత ఏర్పడిన భావనుందని, రెండేళ్ల పాటు ఆర్టీఐ కమిషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామన్నారు. ఆర్టీఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ఖమ్మంఖానాపురంహవేలి: నగరంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు శనివారం తనిఖీచేశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణ గదులను పరిశీలించారు.

చింతలతండా గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేక బృందం

» పర్యాటక కేంద్రం ఏర్పాటు కోసం వసతుల, స్థలాల పరిశీలన



చింతలతండాలో హోంస్టేల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం

జూలూరుపాడు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జూలూరుపాడు మండలంలోని చింతలతండాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటుచేసేందుకు జిల్లా కలెక్టర్ ఎంపిక చేయడంతో శనివారం గ్రామాన్ని ప్రత్యేక బృందం సందర్శించింది. గ్రామ సభను ఏర్పాటు చేశారు. పర్యాటక కేంద్రానికి వచ్చే పర్యాటకులకు ఆతిథ్యాన్ని స్వీకరించేందుకు స్వయం సహాయక సంఘాలకు చెందిన ఐదుగురు మహిళలను ఎంపిక చేశారు. అనంతరం పరిశీలన బృందంలోని సభ్యులు ఎంపీడీవో తాళ్లూరి రవి, ఐటీడీఏ జేడీఎం హరికృష్ణ, సెర్ప్ ఏపీఎం రామకృష్ణ, బీట్ ఆఫీసర్ పవన్‌లు గ్రామంలో కలియతిరిగారు. గ్రామ సమీపంలోని అటవీ ప్రాంత సమీపంలో ఉన్న గుట్టను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తాళ్లూరి రవి మాట్లాడుతూ కేంద్ర పర్యాటక శాఖ పర్యాటక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడంతో జిల్లా కలెక్టర్ చింతలతండా గ్రామాన్ని ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, మాజీ సర్పంచ్ బి.రాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పురుషోత్తపట్నంలో గోశాలల ప్రారంభం



గోశాలలను ప్రారంభిస్తున్న ఈవో రమాదేవి

భద్రాచలం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన ఏపీలో పురుషోత్తపట్నంలో ఉన్న శ్రీ గోకులరామంలో కొత్తగా నిర్మించిన రెండు గోశాలలను భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవితో పాటు నిర్మాణ దాతలు సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి, శాంతకుమారి ప్రారంభించారు. ఈ రెండు గోశాలల నిర్మాణానికి సుమారు రూ.50 లక్ష లు వెచ్చించినట్లు తెలిసింది. అనంతరం దేవస్థానం తరఫున ఈవో రమాదేవి రామకృష్ణారెడ్డి దంపతులకు జ్ఞాపికను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సేవలు మెండుగా..

అన్నదాతకు అండగా..



చింతకాని సొసైటీ కార్యాలయం

» రైతులకు ఆర్థిక చేయూతనిస్తున్న చింతకాని సొసైటీ
» గిట్టుబాటు ధరలకు పంటల కొనుగోలు
» జిల్లాలో ఉత్తమ సహకార సంఘంగా గుర్తింపు

చింతకాని, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : రైతులు పంట సాగు ప్రారంభించిన నాటి నుంచి పండించిన పంటను గిట్టుబాటు ధరలకు అమ్ముకునేంత అన్నదాతలకు అండగా నిలుస్తూ అత్యుత్తమ సేవలు అందిస్తూ జిల్లాలో ఉత్తమ సహకార సంఘంగా గుర్తింపు తెచ్చుకుంది చింతకాని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం. పంట సాగుకు ఆర్థిక తోడ్పాటుతో పాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తూ సంఘంలోని ప్రతీ రైతు ఆర్థికాభివృద్ధి సాధించేలా అండగా నిలుస్తోంది. 1954 సంవత్సరంలో ప్రారంభమైన ఈ సహకార సంఘం దినదినాభివృద్ధి చెందుతూ రైతులకు ఎన్నో సేవలు అందిస్తోంది. ఈ సంఘంలో 18 గ్రామాలకు చెందిన సుమారు 9,300మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. సహకార సంఘం ద్వారా 2,984 మంది రైతులకు రూ.13కోట్ల రుణాలను పంపిణీ చేసింది. సంఘంలోని రైతులకు వ్యవసాయరుణాలతో పాటు వ్యవసాయానికి ఉపయోగపడేలా ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ద్విచక్ర వాహనాలు, పాడి గేదెలు కొనుగోలు చేసేందుకు రుణాలను మంజూరు చేస్తూ, రుణాలు పొందిన ప్రతీ రైతు వాటిని రీ షెడ్యూల్ చేసుకునేలా రైతులను ప్రోత్సహిస్తూ వంద శాతం రుణాల రికవరీని సాధించడంలో ముందుంది.



సొసైటీ కొనుగోలు చేసిన పంట తరలింపు

కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

సంఘంలోని రైతులు నష్టపోకుండా వారికి సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తూ వారు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. రైతులు పండించిన మొక్కజొన్న, వడ్లు కొనుగోలు చేస్తూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పంటను విక్రయించడం ద్వారా వచ్చిన కమిషన్‌తో సంఘం ఆర్థికంగా బలోపేతమవుతోంది. ధాన్యం కొనుగోలు ద్వారా సంఘానికి సుమారు రూ.10లక్షల ఆదాయం సమకూరింది. రూ.కోటి 53లక్షల షేర్ క్యాపిటల్‌తో రూ.20లక్షల నికర లాభంతో సొసైటీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

రైతు కుటుంబాలకు అండగా

సహకార సంఘంలోని సభ్యులైన రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే, మృతిచెందిన రైతు కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందించి కొండంత అండగా ఉంటోంది. సంఘంలోని రైతులకు గ్రూప్ బీమాతో పాటు, ప్రమాద బీమాను కల్పిస్తోంది. ఎవరైనా రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే రైతు కుటుంబానికి లక్ష ప్రమాద బీమాతో పాటు, రూ.50 వేల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అందించి కుటుంబానికి సహాయపడుతోంది.

మా కుటుంబానికి అండగా నిలిచింది

● గూని మంగమ్మ, రైతు, లచ్చగూడెం



భర్తను కోల్పోయి ఆపదలో ఉన్న నా కుటుంబానికి చింతకాని సహకార సంఘం ఆర్థిక చేయూత నిచ్చింది. పొలం వద్ద పమాదవశాత్తు విద్యుత్‌షాక్ గురై నా భర్త ప్రసాద్ గతేడాది మృతిచెందాడు. సొసైటీలో సభ్యుడైన నా భర్తకు బీమా ఉండటంతో రూ 1.50లక్షలను సొసైటీ బాధ్యులు అందజేశారు.

యూరియా కొరత లేకుండా చేస్తోంది

● దొడ్డ ఉపేందర్, కౌలు రైతు, నరసింహాపురం



చింతకాని సొసైటీ రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తోంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ సిబ్బంది రైతులకు సేవలందిస్తున్నారు. గతేడాది నేను పండించిన 200 క్వింటాల వడ్లు సొసైటీ కొనుగోలు చేయడం ద్వారా నాకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ వచ్చింది.

'డీఎస్ఆర్' కళాశాల పూర్వ లా విద్యార్థుల ఆత్మీయ కలయిక



ఖమ్మం లీగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీలోని మచిలీపట్నానికి చెందిన దైత శ్రీరాములు (డీఎస్ఆర్) హిందూ లా కళాశాలలో 1987 నుంచి 1990 మధ్య న్యాయవిద్యను అభ్యసించి.. ప్రస్తుతం తెలుగురాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని కోర్టుల్లో న్యాయవాదులుగా స్థిరపడిన వారంతా ఒక్కచోట కలుసుకున్నారు. డీఎస్ఆర్ కళాశాలలో న్యాయవిద్య పూర్తి చేసి 35సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తాము లా చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. నాటికి.. నేటికి న్యాయవిద్య, న్యాయ వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి చర్చించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఆనంచిన్ని రామారావు, బిచ్చాల తిరుమలరావు, స్వామీజి మూర్తి, ముమ్మినేని శ్రీనివాసరావు, మువ్వా నాగేశ్వరరావు, దేవకి శ్రీనివాసరావు గుప్తా, కొల్లు నర్సయ్య, తాతా రవి, అడపా మురళి తదితరులు హాజరయ్యారు.

ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

» ఆర్‌జీపీఆర్ఎస్ జాతీయ నాయకుడు గంటా వినయ్‌నాయుడు

ఖమ్మం సంక్షేమ విభాగం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ నిర్వాహకుడు గంటా వినయ్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా పర్యాటనకు వచ్చిన ఆయన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేసిన నాయకులకు ఆర్‌జీపీఆర్ఎస్‌లో మంచి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎండీ జావీద్, నగర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గంటా వినయ్‌నాయుడు

వైరాలో బీఆర్ఎస్‌లో బుజ్జగింపుల పర్వం!

» రంగంలోకి దిగిన తాతా మధు, సండ్ర
» నాయకులతో మంతనాలు..
» ప్రత్యర్థి 'చేయి' అందుకోకుండా ఉండేలా చర్చలు



తాతా మధుసూదన్ , సండ్ర వెంకట వీరయ్యను సన్మానిస్తున్న నాయకులు

వైరా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : వైరా మునిసిపాలిటీ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొనేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారనే ప్రచారం నేపథ్యంలో 'గులాబీ' నేతలు రంగంలోకి దిగారు. 'హస్తం' గూటికి చేరేందుకు సిద్ధమవుతున్న నేతలను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హుటాహుటిన వైరా వచ్చి మాజీ మునిసిపల్ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతరాములు ఇంట్లో సమావేశమై పలువురు నేతలను బుజ్జగించినట్టు తెలుస్తోంది. వైరా మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారని చర్చ జరుగుతున్న నేపథ్యంలో వైరా బీఆర్ఎస్‌లో ముఖ్యభూమిక పోషిస్తున్న పలువురు మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, నాయకులతో కొండబాల చర్చలు జరిపారని సమాచారం. తన వెంట కాంగ్రెస్‌లోకి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు కొందరు బీఆర్ఎస్ నాయకులు సానుకూలత వ్యక్తం చేశారని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా వైరా మండలానికే చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మునిసిపాలిటీని తన వర్గానికి దక్కించుకోవడానికిగానూ కొండబాల ద్వారా బీఆర్ఎస్ నేతలకు వల విసిరి పరోక్షంగా ఆయన వర్గీయుల ద్వారా కూడా చర్చలు జరుపుతున్నారని ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో మధుసూదన్, వెంకటవీరయ్య వైరా వచ్చి నాయకులను బుజ్జగించారు. కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరుగుతున్న నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, మునిగిపోయే నావలా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, భవిష్యత్ బీఆర్ఎస్‌దేనని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని వైరా నాయకులకు హితవు పలికినట్టు సమాచారం. అయితే ఈ సందర్భంగా తాము ఎవరం కూడా కాంగ్రెస్‌లో చేరటం లేదని వైరా నాయకులు చెప్పినట్టు తెలిసింది. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ మరణించినందున ఖాళీగా ఉన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ భర్తీ గురించి కొంతమంది కార్యకర్తలు తాతా, సండ్రను అడిగినట్టు సమాచారం. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వైరాతోపాటు భద్రాచలం నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జ్ లేరని, కేసీఆర్ ఇన్‌చార్జ్‌లుగా నియమించాల్సి ఉందని పేర్కొన్నట్టు సమాచారం. తర్వాత ఆఇద్దరిని శాలువాలతో సన్మానించారు. మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతరాములు, మాజీ కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరి శ్రీను, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'సిందూర్'ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు

(5వ పేజీ తరువాయి)

వ్యాఖ్యలపై ప్రధానమంత్రి ఎందుకు మౌనంగా ఉంటున్నారని తమ్మినేని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి జిల్లాకు సాగునీరు అందించాలని ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల పేరుతో కాలయాపన చేస్తూ ఇప్పటికీ సాగు నీటిని అందించలేకపోతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా భద్రాచలానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. భద్రాద్రి రామాలయాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చే విధంగా బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు రామచంద్రరావు ఒత్తిడి తేవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ ఒంటరిగానే ఎన్నికల బరిలో నిలుస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మఇళ్లు మంజూరు చేస్తుందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై సీపీఎం రాజీలేని పోరాటాలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు బండారి రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచలి రవికుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు,ఏజే. రమేష్, ఎం. జ్యోతి, కారం పుల్లయ్య, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులకు బ్రేక్

(5వ పేజీ తరువాయి)

ఇతర జిల్లాలకు వెళ్లారు. వారికి బదిలీలు లేక ఇప్పటికీ ఇతర జిల్లాల్లోనే పని చేస్తున్నారు. ప్రస్తుతం తమ సొంత జిల్లాల్లో ఖాళీలు ఏర్పడడంతో సుదూరంగా ఉన్నవారు సొంత జిల్లాలకు రావాలని భావిస్తున్నారు. బదిలీల కంటే ముందే పదోన్నతులు ఇస్తే తాము సుదూర జిల్లాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతులకు ముందు బదిలీలు చేయడం వల్ల తమకు న్యాయం జరుగుతుందని సుదూర ప్రాంతాల హెడ్‌మాస్టర్లు అంటున్నారు. అందువల్ల బదిలీల తర్వాతే పదోన్నతులు కల్పించాలని కోరుతూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు.

జిల్లాలో 206 మందికి పదోన్నతులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 206 మంది పదోన్నతులు పొందడానికి వీలు కలుగుతుంది. వీరిలో పీజీ హెచ్‌ఎంలు 20, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు 20, ఇతర పోస్టులు 166 ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్స్ మొత్తం పోస్టుల్లో 70శాతం మాత్రమే పదోన్నతులు కల్పిస్తారు. మిగిలిన 30శాతం పోస్టులు డీఎస్సీతో భర్తీ చేస్తారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను సైతం వంద శాతం భర్తీ చేస్తారు.

మాపై అన్యాయంగా దాడి చేశారు

రాందాస్ కుటుంబం ఆవేదన

కారేపల్లి ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): మాపై కొందమంది వ్యక్తులు కావాలనే మాపై దాడికి పాల్పడ్డారని, ఎవరి పత్తి పంట ధ్వంసం చేయాలదని బర్మావత్ రాందాస్ కుటంబ శనివారం విలేకర్ల ముందు గోడు చెప్పుకున్నారు. మండల పరిధిలోని గోవింద్ తండా గ్రామానికి చెందిన బర్మావత్ భద్రుకు చెందిన సర్వేనెంబర్ 80,1,2లో ఒక ఎకరం భూమిఉందని మాకు సంబంధించిన తన కుమారుడైన బర్మావత్ వేణు పేరా సర్వేనెంబర్ 84,85లో ఒక ఎకరం 30కుంటల భూమి ఉందని.ా మాభూమిలో సుమారు15 కుంటల మేర అక్రమంగా భద్రు కుటుంబం పత్తి పంట చేశారని గొడవలు జరుగుతున్నాయి. కేసు పెట్టడంతోపాటు,కోర్టుకు వెళ్ళిన్నట్లు రాందాస్ తెలిపారు. పత్తిను ధ్వంసం చేశారని ఆరోపిస్తు మా పై కిరాయి మనుషులతో పోలీసుస్టేసన్ ఎదుటదాడికి పాల్పడ్డారన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్త చేశారు.

మాజీ ఎంపీ నామాకు జర్నలిస్టుల వినతి

ఖమ్మంస్పోర్ట్స్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించాలని మాజీ ఎంపీ, బసవతారకం హాస్పిటల్ ట్రస్టీ నామా నాగేశ్వరరావుకు శనివారం టియూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. జర్నలిస్టు హెల్త్ కార్డు చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నామాఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈవినతిపత్రం ఇచ్చారు.

జేఎన్‌టీయూలో 115 మంది రిపోర్టింగ్

ఖమ్మంఆగస్టు 2(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): పాలేరు జేఎన్‌టియూలో శనివారం 115 మంది విద్యార్థులు రిపోర్టింగ్ చేశారు. సీఎస్ఈలో 42మంది, సీఎస్‌డిలో 43మంది, ఈసీఈలో 15మంది, ట్రిపల్‌ఈలో 12 మంది, మెకానికల్‌లో ముగ్గురు రిపోర్టింగ్ చేసినట్లు తెలిసింది. వీరిలో 66మంది బాలురుకాగా 49మంది బాలికలు ఉన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖమ్మంక్రైం,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి శనివారం ఖమ్మం నగరంలో మృతి చెందాడు. రాస్తోజీ నగర్‌లో సుమారు 45 సంవత్సరాల వయసున్న వ్యక్తి పడిపోయి ఉండగా స్థానికులు గుర్తించారు. అన్నం శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. దీంతో వారు వచ్చి ఆ వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు చెప్పారు. అన్నం ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

నేడు మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

తిరుమలాయపాలెం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి):రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకరరెడ్డి తెలిపారు. పలు రహదారుల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రైతువేదికలో కల్యాణలక్ష్మి చెక్కులు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తారని తెలిపారు.

నీతిని మరిచారు.. గోల్‌మాల్ చేశారు!

» సీఎంఆర్‌ఎఫ్ నిధుల్లో అక్రమాలు
» మార్వెల్ ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్యాధికారులు
» గతంలోనూ జిల్లాలోని 10 ఆస్పత్రుల్లో అక్రమాలు
» కోర్టును ఆశ్రయించి దర్జాగా వైద్య వ్యాపారం



ఆస్పత్రిని సీజ్ చేస్తున్న వైద్యాధికారులు (ఫైల్)

ఖమ్మం కలెక్టరేట్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : చికిత్సచేయించుకోకున్నా నకిలీబిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) నిధులు కాజేయాలని చూసిన వ్యవహారం జిల్లాలోని ఓఆస్పత్రిలో వెలుగు చూసింది. గతంలోనూ జిల్లాలోని 10ఆస్పత్రుల్లో సీఎంఆర్ నిధుల పేరుతో అక్రమాలు జరిగాయని సాక్షాత్తూ స్పెషల్ పోలీసులు, అధికారులు విచారణ చేపట్టి.. సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఆస్పత్రులు మూతపడినా.. నిర్వాహకులు కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి మరీ ఆ అక్రమాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. తాజాగా శుక్రవారం నగరంలోని మార్వెల్ ఆస్పత్రిలోఈతరహా బాగోతం వెలుగులోకి వచ్చింది. దీంతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తీవ్రంగా పరిగణించి తక్షణమే ఆస్పత్రిని సీజ్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో వైద్యాధికారులు ఆ ఆస్పత్రిని సీజ్ చేశారు.

అక్రమాలు ఇలా!

అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటే ప్రజాప్రతినిధుల సిఫారసుతో సీఎంఆర్ ద్వారా నిధులు విడుదల చేస్తారు. అయితే ఈ నిధులను అక్రమ మార్గంలో కాజేయాలని ఖమ్మంలోని కొందరు ఆస్పత్రుల నిర్వాహకులు ప్రణాళిక వేశారు. ఇందులో భాగంగా చికిత్స చేయించుకోని వారి పేర్లతో నకిలీ మెడికల్ బిల్లులు సృష్టించి సమర్పించగా.. విషయం తెలియకుండా ప్రజాప్రతినిధులు సిఫారసు చేశారు. దీంతో విడుదలైన రూ. లక్షల్లో నగదును ఆస్పత్రుల నిర్వాహకులు స్వాహా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై కొద్దినెలల క్రితం సీఎంవో ద్వారా అందిన ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖమ్మంలోని ఆస్పత్రుల్లోనూ హైదరాబాద్ అధికారులు అప్పట్లో విచారణ చేశారు. ఈ ఆస్పత్రుల్లో నకిలీ బిల్లులు సృష్టించి సీఎంఆర్ నిధులు కాజేసినట్టు తేలగా.. హెల్త్ డైరెక్టర్‌కు నివేదిక అందజేశారు. ఈ నివేదిక ఆధారంగా ఖమ్మం నెహ్రూనగర్‌లోని శ్రీ వినాయక ఆస్పత్రి, గ్లోబల్ ఆస్పత్రి, జేఆర్.ప్రసాద్ ఆస్పత్రి, శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, సాయి మల్టీస్పెషాలిటీ, వైష్ణవి ఆస్పత్రి, సుజాత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, న్యూ అమృత ఆస్పత్రితో పాటు మేఘశ్రీ హాస్పిటల్ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశారు. అయితే సీజ్ అయినప్పటికీ.. ఆస్పత్రుల యజమానులు కొందరు కోర్టుకు వెళ్లి తాము సక్రమంగానే చేశామంటూ స్టేలు తీసుకొచ్చారు. ఆ తర్వాత మళ్లీ యధేచ్ఛగా తమ వైద్య వ్యాపారాన్ని కొనసాగిస్తున్నా.. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ ఆస్పత్రి మూసివేత

మార్వెల్ ఆస్పత్రి నుంచి ఏకంగా 168 మందికి సీఎంఆర్ నిధుల కోసం నకిలీ బిల్లులు ఇచ్చారు. ఈ ఆస్పత్రిలో ఏ మాత్రం గుర్తింపు ఉన్న వైద్యులు లేకపోయినప్పటికీ మల్టీ స్పెషాలిటీ పేరుతో నిర్వహిస్తున్నారు. ఈ ఆస్పత్రి నుంచి గతంలో సుమారు 168 మంది రోగులకు చికిత్స అందించినట్లుగా నిర్వాహకులు నకిలీ బిల్లులను సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధికి వైద్య ఖర్చుల నిమిత్తం సమర్పించారు. ఈ విషయంలో కొందరు ఫిర్యాదు చేయడంతో డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వో, మరో అధికారి విచారణ చేపట్టారు. నకిలీ బిల్లులు అంటూ తేలడంతో జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తక్షణమే ఆస్పత్రిని సీజ్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతిబాయి మార్వెల్ హాస్పిటల్ లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి తప్పుడు నకిలీ వైద్య బిల్లులు సమర్పించినట్లుగా తేలడంతో ఆసుపత్రిని మూసివేశారు. పోలీసు స్టేషన్‌లో మార్వెల్ ఆస్పత్రి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.



నేడు స్నేహ దినోత్సవం

స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా.. అన్నాడో సినీ కవి. కష్టమైనా.. నష్ట మైనా.. పరిస్థితులేవైనా.. ఎలా ఉన్నా అయిన వాళ్ల కంటే ముందుగా గుర్తుకొచ్చేది స్నేహితులే. అన్న, తమ్ముడు, అక్కా, చెల్లి లేని వారుంటారు కానీ స్నేహితుడు లేని వారు ఉండరన్నది అందరికీ తెలిసిందే. కులమతాలు, వర్ణబేధాలు, వయస్సు, తారతమ్యాలు లేని స్నేహం కోసం ప్రాణమిచ్చేవారు ఎందరో ఉంటారు. తమకు నచ్చితే చాలు స్నేహితుడి భుజాన వేసిన చేయిని ఎన్నటికీ తీయరు.

- ఖమ్మం ఖానాపురం హవేలి, ఆంధ్రజ్యోతి



ఓ... మై ఫ్రెండ్



ఎన్నటికి వీడని.. విడువని బంధం స్నేహం

ఇదీ చరిత్ర..

ఈ ప్రపంచంలో అమ్మలకు.. నాన్నలకు.. ప్రేమకు.. అఖరుకు పెంపుడు జంతువులకు కూడా ప్రత్యేకంగా రోజును కేటాయిస్తూ దినోత్సవంగా జరపుకుంటున్నాం. కానీ స్నేహానికి మాత్రం ఓ రోజంటూ లేదు. 1919లోనే అమెరికా దేశస్థుడు జాయ్‌హెల్ స్నేహితులకు ఓ రోజంటూ కేటాయించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నా... ఆదేశాధినేతలు ఖాతరు చేయలేదు. పైగా అతడి షాపులో గ్రీటింగ్ కార్డులు అమ్ముడుపోవాలనే ఉద్దేశంతోనే అలా ప్రతిపాదించాడని అతని స్నేహితులే హేళన చేయడం గమనార్హం. 1958 సంవత్సరంలో పరాగ్వే దేశస్థులు మొదటిసారిగా స్నేహితులకంటూ ఓ దినోత్సవం జరపుకోవాలని ప్రతిపాదించారు. ఏప్రిల్ 27 2011 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూలై 30వ తేదీని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా ప్రకటించింది. కానీ దక్షిణాసియా దేశాలు మాత్రం ప్రతీ ఏడాది ఆగస్టు నెల మొదటి ఆదివారాన్ని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా పాటిస్తున్నాయి.

సాంకేతికత తెస్తున్న అంతరం..

ఈ తరంవారి స్నేహం గతంలో లేదు. ఎన్నోమార్పులు. ఓ వైపు కుటుంబ వ్యవహారాలు.. మరోవైపు ఇంటర్‌నెట్, సెల్‌ఫోన్ లాంటి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో అంతరాలు ఏర్పడుతున్నాయి. సోషల్ మీడియా మోజులో పడిన యువతపై భౌతిక స్నేహం కన్నా.. సోషల్‌మీడియా స్నేహానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తోంది. దాంతో తోటి మిత్రులను కలవడం.. యోగక్షేమాలు, కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం లాంటి రోజురోజుకు తగ్గిపోతున్నాయి. తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం ఉన్న స్నేహితులు ఇప్పుడు కేవలం హాయ్.. బాయ్‌లకే పరిమితమవుతుండటం గమనార్హం.



బ్యాండ్లు, గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు...

స్నేహితుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఖమ్మం నగరంతో పాటు కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, మధిర తదితర ప్రాంతాల్లో స్నేహితుల కోసం గ్రీటింగ్‌కార్డ్స్, బ్యాండ్స్‌ను అందుబాటులో ఉంచారు. పలు రకాల మోడళ్లలో, ఆకర్షణీయమైన మోడళ్లలో.. జనం అభిరుచికి తగ్గట్టు వ్యాపారులు వీటిని మార్కెట్‌లో ఉంచారు.

'ఇలవేల్పుల చరిత్ర'ను భద్రపరుస్తాం!

భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



ప్రసంగిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : గిరిజన ఇలవేల్పుల చరిత్రను వెయ్యి సంవత్సరాలైన ఉండేలా జాగ్రత్తగా భద్రపర్చడానికి ప్రయత్నిస్తున్నామని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసీ కోయ ఇలవేల్పుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల గ్రంథస్థం కోసం తలపతులు, ఆర్తి బిడ్డతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ ఒక్కొక్క ఆదివాసీ తెగకు సంబంధించిన ఆచార వ్యవహారాలు, పండుగలు, పూజా విధానం, ఆహార నియమాలు అన్నింటినీ క్రోడీకరించి సేకరించడం జరిగిందన్నారు. తలపతులు సూచించిన విధంగా గ్రంథాన్ని రూపొందిస్తామని, ఏమైనా తప్పులుంటే సరిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమేష్, రిటైర్డ్ ఏసీఎంవో రమణయ్య, మ్యూజియం ఇన్‌చార్జి వీరస్వామి, వివిధ జిల్లాల తలపతులు, ఆర్తి బిడ్డల సంఘం నాయకులు జగపతిరావు, కోటేశ్వరరావు, చలపతిరావు, పోషాలు పాల్గొన్నారు.

లోటుపాట్లు లేకుండా చూడాలి

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎటువంటి లోటుపాట్లు జరగకుండా గత ఏడాది కంటే ఘనంగా జరుపుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులకు ఐటీడీఏ పీవో రాహుల్ సూచించారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసీ తెగల సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన సంస్కృతి కార్యక్రమాలు, ప్రభుత్వం తరపున విడుదలైన సంక్షేమ పథకాల ఛాయచిత్ర ప్రదర్శన శాలల ఏర్పాట్లు, గిరిజన సంస్కృతి మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, అన్ని ఆదివాసీ సంఘాలతో ర్యాలీ నిర్వహించడం, ప్రసంగాలు తదితర కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు, ఈఈ హరీష్, మేనేజరు ఆదినారాయణ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మన్యం పోరాట యోధుడు రాజయ్య

మూడుసార్లు భద్రాచలం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం

నేడు సున్నం రాజయ్య ఐదో వర్ధంతి

భద్రాచలంలో స్ఫూర్తి ర్యాలీ, రెడ్‌షర్ట్ కవాతుకు ఏర్పాట్లు



ప్రొఫెసర్ కోదండరామ్‌తో సున్నం రాజయ్య(ఫైల్)



భద్రాచలం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : భద్రాద్రి మన్యంలో గిరిజన గిరిజనేతరుల సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేసిన యోధుడు సున్నం రాజయ్య. భద్రాచలం ప్రాంతం నుంచి నాలుగు దశాబ్దాల పాటు సీపీఎం నేతగా ఆయన ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం, పార్టీ అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు ఆయన ఎంతగానో కృషి చేశారని ఆ పార్టీ నాయకులు నేటికీ గుర్తుచేసుకుంటున్నారు. 1958 ఆగస్టు 8న అప్పటి ఉమ్మడి ఏపీలోని ఖమ్మం జిల్లా వర రామచంద్రాపురం మండలంలోని సున్నంవారిగూడెంలో సున్నం రాజులు, కన్నమ్మ దంపతులకు జన్మించారు. కాగా 1979లో సీపీఎం సభ్యత్వం తీసుకున్న సున్నం రాజయ్య తొలి నుంచి పోరాటమే తన పంథాగా ఎంచుకున్నారు. తునికాకు కార్మికులకు కూలి రేట్లు, భూ పోరాటాలు, పోలవరం నిర్వాసితుల తరపున మహాపాదయాత్ర, తమ్మినేని సైకిల్ యాత్ర, రాష్ట్ర విభజన అనంతరం ఏపీ పరిధిలోకి వెళ్లిన ఏడు ముంపు మండలాలను భద్రాచలంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో ఆమరణ దీక్ష లాంటి ఎన్నింటిలోనో ఆయన పాల్గొన్నారు. జిల్లాల పునర్విభజన సమయంలో సైతం భద్రాచలం నియోజకవర్గంకు అన్యాయం చేయవద్దంటూ ఆమరణ దీక్షకు దిగారు. ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించినా నిరాడంబరమే ఆభరణంగా ప్రజలకు ఆత్మబంధువుగా సామాన్యులతో కలిసిపోయే తత్వం సున్నం రాజయ్యను జననేతగా తీర్చిదిద్దా యంటే అతిశయోక్తి కాదు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో తాగు, సాగునీటి, విద్య, వైద్య, రహదారులు తదితర సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ వేదికగా గళాన్ని వినిపించి వాటి పరిష్కారం కోసం కృషి చేశారు. రాష్ట్రంను పాలించిన వివిధ పాలకులు పలుమార్లు తమదైన శైలిలో సున్నం రాజయ్యను తమ పార్టీలో చేరాలంటూ ఒత్తిడి తెచ్చినా, మంతనాలు జరిపినా తుది శ్వాస వరకు తాను మార్క్సిస్టుగానే ఉంటానని పేర్కొన్న రాజయ్య ఆ విధంగానే నిలిచి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుని.. 2020 ఆగస్టు 3న కన్నుమూశారు.

ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలుపు... రెండు సార్లు ఓటమి

భద్రాచలం ఎమ్మెల్యేగా సున్నం రాజయ్య మూడుసార్లు గెలుపొందారు. తొలిసారిగా 1999లో భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొందగా 2004, 2014లో ఆయన విజయం సాధించారు. 2009లో భద్రాచలం నుంచి, 2019లో మరోసారి ఏపీలోని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యేగా పని చేసిన సమయంలో బస్సులు, ఆటోల్లో సాదాసీదాగా సామాన్యుడిలా ప్రయాణించేవారు.

నేడు వర్ధంతి కార్యక్రమాలు

సున్నం రాజయ్య ఐదో వర్ధంతి కార్యక్రమాలను సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి తెలిపారు. ఈ సందర్భంగా బ్రిడ్జి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు స్ఫూర్తి ర్యాలీ, రెడ్‌షర్ట్ కవాతు నిర్వహించి సున్నం రాజయ్య స్మారక స్థూపం వద్ద నివాళులర్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యలమంచి రవికుమార్ పాల్గొననున్నారని తెలిపారు.

కేసుల పరిష్కారానికి సహకరించాలి

సత్వరమే సాక్ష్యాలను సేకరించి తీర్పుల వెల్లడికి తోడ్పడాలి

పోలీసు అధికారులతో సమీక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : జైల్లో ఉన్న ముద్దాయిల కేసులను దశల వారీగా సాక్ష్యాలను ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా పోలీసు అధికారులతో శనివారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు సత్వరమే అమలు పర్చాలని తెలిపారు. పాత పెండింగ్ కేసుల్లో సాక్ష్యాలను తీసుకురావాలని, నూతనంగా నమోదైన కేసుల్లో వెంటనే చార్జిషీట్లు దాఖలు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు జిల్లా జడ్జి ఎస్.సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్‌కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ ఎం.రాజేందర్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండోవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి.రవికుమార్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఏఎస్పీ విక్రమ్‌కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏపీపీలు, జిల్లాలోని అన్ని డివిజన్ల డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఫారెస్ట్ అధికారులు, ఆర్‌అండ్ బీ అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజన్ ఆఫీసర్లు, పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

'విత్తనం నుంచి మహావృక్షంగా వనజీవి' పుస్తకావిష్కరణ



'విత్తనం నుంచి మహావృక్షంగా వనజీవి' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, కవి జయరాజ్, యాకూబ్, ఉదయ్‌కృష్ణ, చంద్రమోహన్

హైదరాబాద్‌లో ఘనంగా కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్సీ గోరటి, జయరాజ్, యాకూబ్ తదితరులు

రచయిత నరేష్ జిల్లా ప్రయత్నానికి ప్రశంసలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : కోటి మొక్కల రామయ్యగా పేరొందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య ప్రకృతితో మమేకమైన తీరును వివరిస్తూ తెలంగాణ బుక్ ట్రస్ట్ నిర్వహణలో నరేష్ జిల్లా రాసిన 'విత్తనం నుంచి మహావృక్షంగా వనజీవి' పుస్తకాన్ని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ఆవిష్కరించారు. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర సాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గోరటితో పాటు ప్రకృతి కవి జయరాజ్, కవి యాకూబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ మనిషి మనుగడకు జీవనాధారమైన ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి మీదా ఉందని, గౌతమ బుద్ధుడి నుంచి జిడ్డు కృష్ణమూర్తి వరకు ఎందరో తత్వవేత్తలు ప్రకృతి నుంచే జ్ఞానాన్ని సముపార్జించారని వివరించారు. తెలంగాణ బుక్ ట్రస్ట్ నిర్వహణలో నరేష్ జిల్లా రాసిన 'వనజీవి రామయ్య జీవిత చరిత్ర' పుస్తకంలో రచయిత శైలి బావుందని ప్రశంసించారు. రామయ్య స్ఫూర్తిని మనమంతా అందిపుచ్చుకొని ముందుకుసాగాలని ఆకాంక్షించారు. కవి జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతితో మమేకమై జీవించడంవల్లే తాను క్యాన్సర్‌ను జయించగలిగినట్టు తెలిపారు.ప్లాస్టిక్ వాడకానికి సాధ్యమైనంత దూరంగా జీవిస్తున్నామన్నారు. వేడుకలు, సమావేశాలకు కూడా వెంట స్టీలు కంచం, నీళ్ల బాటిల్ తీసుకెళుతున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో రామయ్య కృషిని భావితరాలకు తెలియజేసేలా డాక్యుమెంటరీ రూపొందించే ప్రయత్నం చేస్తానని సినీ దర్శకుడు వేణు ఉడుగుల వెల్లడించారు. సభలో ప్రముఖ కవి యాకూబ్, వట ఫౌండేషన్ ఉదయ్‌కృష్ణ, యువకవి పేర్ల రాము, తెలంగాణ బుక్‌ట్రస్ట్ కోయ చంద్ర మోహన్ తదితరులు మాట్లాడుతూ వనజీవి రామయ్య జీవిత చరిత్రను యువత తప్పకుండా అధ్యయనం చేయాలని అభిలాషించారు. ఆ మహనీయుడి స్ఫూర్తిని, ప్రకృతి పట్ల ఆయనకున్న మమకారాన్ని అర్థం చేసుకోవాలని కోరారు. రచయిత జిల్లా నరేష్ ప్రయత్నాన్ని అభినందించారు. రామయ్యను కలసి సంభాషించిన సందర్భాలు, జ్ఞాపకాలను నరేష్ సభికులతో పంచుకున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ యయాతిరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రాలోని తాడేపల్లిగూడెం గాంధీనగర్‌కు చెందిన ఆదుర్తి శ్రీనివాస్(44) గత నెల 29న ఆంధ్రాలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని భూదేవిపేటలో బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో మండలంలోని కొత్తూరు సమీపంలో రహదారిపై వాహనం అదుపుతప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను రాజమండ్రికి తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రామకృష్ణాపురంలో మరో వ్యక్తి...

చింతకాని, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన లక్ష్మీశెట్టి రామారావు (46) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఆయన కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు. శుక్రవారం కలుపు నివారణ మందు తాగటంతో కుటుంబీకులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్‌ఐ నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బొలెరో వాహనం చోరీ

చింతకాని, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన చిక్కు వెంకటేశ్వర్లుకు చెందిన బొలెరో వాహనం శుక్రవారం రాత్రి అపహరణకు గురైంది. ఇంటి ముందు నిలిపి ఉంచిన వాహనాన్ని రాత్రి 8.30 గంటల సమయంలో కారులో వచ్చిన గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఈ వాహనం విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. ఘటనపై బాధితుడు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు అయిన ఘటన అశ్వారావుపేటలో శనివారం రాత్రి జరిగింది. భద్రాచలం రోడ్‌లో రెడ్డిగారి మెడికల్ షాప్ సమీపంలో కాలి నడకన వెళ్తున్న త్రినాధ్ పోసికుమార్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతని కుడికాలు విరగడంతో పాటు పలుచోట్ల గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం జంగారెడ్డిగూడెం తరలించారు.

బాలికను వేధిస్తున్న యువకుడిపై కేసు

తల్లాడ, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): తనను పెళ్లి చేసుకోవాలంటూ ఓ బాలికను వేధిస్తున్న యువకుడిపై శనివారం తల్లాడ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. తల్లాడకు చెందిన అనిశెట్టి మోహన్‌కుమార్ ఓ బాలికను బెదిరిస్తూ వేధింపులకు పాల్పడుతుండటంతో బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాలుడి కిడ్నాప్.. వివాహితపై పోక్సో కేసు

సత్తుపల్లిరూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలుడను ఓ వివాహిత కిడ్నాప్ చేయగా.. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వివాహితపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సత్తుపల్లి పట్టణ సీఐ టి.శ్రీహరి శనివారం తెలిపారు. వివరాలు ఇలా.. 4 నెలల క్రితం పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలుడిని కిడ్నాప్ చేయగా సదరు బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఆ మైనర్‌ను వివాహిత వివాహం చేసుకోగా ఆమెపై పోక్సో కేసు నమోదు చేసి సత్తుపల్లి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. మైనర్ బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. పట్టణంలోని నిందితురాలు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్నట్లు సమాచారం. సదరు మహిళకు గతంలో వివాహం జరగగా విడాకులు తీసుకోవడం జరిగింది. అనంతరం ఈ బాలుడిని కిడ్నాప్ చేసి వివాహం చేసుకోగా పోలీసులు ఆమెపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు.

నెలరోజులుగా సరిగ్గా భోజనం పెట్టడం లేదు

భద్రాద్రి జిల్లా చీపురుగూడెం

ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆవేదన

విచారణ నిర్వహించిన అధికారులు..

వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే





పాఠశాల విషయంపై గిరిజన సంక్షేమ అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : నెల రోజులుగా తమకు భోజనం సక్రమంగా పెట్టడం లేదంటూ దమ్మపేట మండలం చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి కొందరు సామాజిక మాధ్యమాల్లో పెట్టడం చర్చనీయాంశమైంది. హెచ్‌ఎం, వార్డెన్లు విద్యార్థులను పట్టించుకోవటం లేదని, ఉడికీఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు వడ్డిస్తున్నారని, అసలు మెనూ పాటించడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టి తమకు జ్వరాలు వస్తున్నాయని, ఫ్యాన్లు చెడిపోయినా బాగు చేయించటం లేదని, వీటి గురించి ఎవరైనా మాట్లాడితే టీసీ ఇచ్చి పంపిస్తానని బెదిరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. భోజనం బాగోక పోవటంతో అంతా చెత్త డబ్బాలో వేస్తున్నామని, ఇప్పటికైన సమస్యలు పరిష్కరించి, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న డీడీ సరస్వతి, గిరిజన సహాయ సంక్షేమ శాఖ అధికారి చంద్రమోహన్ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం సాయంత్రం పాఠశాలను సందర్శించి విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హెచ్‌ఎంను ఐటీడీఏ అధికారులకు సరెండర్ చేసినట్టు సమాచారం. ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పందిస్తూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు నెల రోజులుగా ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారని ఉడకని అన్నం, కుళ్లిన పండ్లు ఇస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

మారని చేపల వేటగాళ్ల తీరు..

ఒకరు మృతి చెందినా..

తీరుమార్చుకోని జాలర్లు

కిన్నెరసాని, మల్లన్నవాగులో పడి అనేక మంది మృతి

అధికారులు అవగాహన కల్పించాలంటున్న పలువురు



చెక్‌డ్యాంలో చేపలు పడుతున్న వేటగాళ్లు

ఆళ్లపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో గిరిజనుల అలవాట్లలో చేపల వేట ప్రధానం అయినపట్టికీ ప్రమాదం జరగనంత తవరకూ సంతోషంగానే ఉంటుంది, కానీ వేటాడే క్రమంలో జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడాల్సిందే. చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందినవారు అనేక మంది ఉన్నారు. అయినా వాళ్లకు అవగాహన లేకపోవడంతో వాగుల్లో, మడుగుల్లో, కుంటల్లో చేపలుపట్టడం పరిపాటిగా మారింది. శుక్రవారం గుండాల మండలం మామకన్ను గ్రామానికి చెందిన కల్తీ ప్రవీణ్‌ప్రకాష్ అనంతోగు కిన్నెరసాని వాగు చెక్‌డ్యాం దగ్గరలో చేపలకు వేసిన వలలో చిక్కుకుని మృతిచెందిన ఘటన మరువకముందే అదే చెక్‌డ్యాం పరిధిలో శనివారం వేటగాళ్లు చేపలు పడుతున్న తీరుచూసి పలువురు వ్యతిరేకించారు. ప్రవాహిస్తున్న వాగుల్లో ముఖ్యంగా ఉమ్మడి గుండాల మండలంలో కిన్నెరసాని, మల్లవాగులో ఎక్కువగా మడుగులు, రాళ్లు, పడలు(గుహలు), ఎండిన మొట్లు అడుగుభాగాన ఉంటాయి. అది తెలియక చేపల వేటగాళ్లతో పాటు, సరదగా ఈతకు వెళ్లిన వారు పైనుండి దూకి, అందులో చిక్కుకుని మృతి చెందుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో మత్స్యశాఖ అధికారులు చేపల పెంపకాన్ని ప్రోత్సహించి, చేపల వేటగాళ్లకు జరిగిన ప్రమాదాలను, మృతుల కుటుంబాల దీనస్థితిని గుర్తుచేస్తూ, గ్రామస్తుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అధికారులు తగిన హెచ్చరికలు జారీచేస్తే ప్రమాదాలను నివారించవచ్చని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

మణుగూరు టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : చేపట వేటకు వెళ్లి దురదృష్టవశాత్తు నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈఘటనకు చెందిన సమాచారం ప్రకారం కట్టుమల్లారం గ్రామానికి చెందిన కంగాల శ్రీను(50) శనివారం మండల పరిధిలోని మణికంఠ నగర్‌లోని ఖాసీం కుంట చెరువులో చేపల వేటకు వెళ్లాడు. దురదృష్టవశాత్తు అతను చెరువులో మునిగి మృతిచెందాడు.

నానో యూరియాతో లాభాలు: ఏవో

ఖమ్మంరూరల్, ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): నానోయూరియాతో మొక్కలకు ఎన్నోలాభాలు ఉన్నాయని ఏవో ఉమానగేష్ రైతులకు వివరించారు. ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని గుదిమళ్లలో నానోయూరియా వాడకంపై శనివారం రైతులకు డెమో కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా వలన మొక్కలకు అవసరమైన నత్రజని పోషకం నేరుగా ఆకుల ద్వారా అందుతుందన్నారు. రైతులు అధిక మొత్తంలో యూరియా వాడకం వల్ల క్రమేపి భూసారం తగ్గి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. లీటరు నానోయూరియా ఎకరానికి సరిపోతుందన్నారు. లీటరు కొనుగోలు చేసిన రైతుకు రూ.10వేల బీమా కవరేజి అవుతుందన్నారు. గరిష్ఠంగా రూ.2,00,000 వరకు రైతులకు బీమా సౌకర్యం కలుగుతుందన్నారు.

డీఆర్ఎఫ్ బలగాలకు శిక్షణ

- వారం రోజులుగా లకారంలో తర్ఫీదు
- స్విమ్మింగ్ నుంచి వరదల సమయంలో ప్రజల రక్షణ వరకు
- మోటారు బోటింగ్ ఆపరేటింగ్, నేవిగేషన్‌లోనూ శిక్షణ





ఈతలో శిక్షణ పొందుతున్న దృశ్యం



బోట్ రైడింగ్‌లో శిక్షణ

ఖమ్మంకార్పొరేషన్, ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): విపత్తులు, వరదల సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించే డీఆర్ఎఫ్ బృందాలకు వారంనుంచి శిక్షణ అందిస్తున్నారు. ఖమ్మంనగర పాలక సంస్థ లోని 22 మంది సిబ్బంది ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. డీఆర్ఎఫ్ ఏర్పడిన సమయంలో శిక్షణ ఇచ్చిన తర్వాత విధుల్లోకి తీసుకున్నారు. తర్వాత పాలేరు వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించటంతో, ఇటీవల మరికొంతమందిని డీఆర్ఎఫ్‌లో చేర్చుకున్నారు. అయితే వారికి వృత్తిపరమైన శిక్షణ ఇవ్వకుండానే విధుల్లోకి తీసుకున్నారు. అయితే గత సెప్టెంబరు 1న మున్నేరుకు వరదలు రావటంతో ఈసంవత్సరం అప్రమత్తంగా వ్యవహరించిన కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య హైదరాబాద్‌కు చెందిన నోబెల్ లైఫ్ సేవింగ్ సొసైటీ నిర్వహకులతో శిక్షణ కోసం ఒప్పందం చేశారు. పది రోజులు పాటు శిక్షణ ఇవ్వాలని సూచించటంతో వారం రోజులుగా లకారం ట్యాంక్ బండ్‌పై ఉదయం 8గంటల నుంచి రాత్రి 7గంటల వరకు రెండు డీఆర్ఎఫ్ బృందాల్లోని 22మంది సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. బేసిక్ ఫ్లేడ్ రెస్క్యూ, ఐఆర్‌బీ బోట్ అపరేటింగ్, లైఫ్‌సేవింగ్ ఎక్యూప్‌మెంట్ వినియోగం, నిర్వాహణ, రేడియో కమ్యూనికేషన్, నేవిగేషన్, ఆవుట్ బోట్ మోటరు అపరేటింగ్, ఓపెన్‌వాటర్ స్విమింగ్, బేసిక్ ఫ్లేడ్‌లో వినియోగించాల్సిన పరికరాలు, ప్రథమ చికిత్సలపై నిర్వాహకులు మహేష్ వినోద్ శిక్షణ ఇస్తున్నారు. బృందంలోని పదిమందికి నూతనంగా స్విమింగ్ నేర్పించారు. లైఫ్‌జాకెట్లు లేకుండా గజ ఈతనిపుణుల వలే ప్రజల్ని రక్షించేందుకు శిక్షణ ఇస్తున్నారు. కేఎంసీ ఉద్యాన అధికారి, డీఆర్ఎఫ్ ఇన్‌చార్జ్ బెల్లం రాధిక పర్యవేక్షణ చేస్తున్నారు. ఈనెల 5 వరకు శిక్షణ కొనసాగనున్నది.

బాలల సదనం పిల్లలు

గొప్పస్థాయికి ఎదగాలి

» కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఆరోగ్యశ్రీకార్డు అందిస్తున్న కలెక్టర్

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): బాలల సదనంలో ఉన్న పిల్లలందరు జీవితంలో గొప్పస్థాయికి ఎదగాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం నగరంలోని బాలల సదనాన్ని కలెక్టర్ సందర్శించారు. సదనంలోని సుందరీకరించిన ప్రాంగణం, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడకునే ప్రదేశంలో రాళ్లులేకుండా చూడాలని సూచించారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. శిశుగృహంలోని పసిపాపలతో కలెక్టర్ కొద్దిసేపు సరదాగా గడిపారు. శిశుగృహంలో ఏడాది నిండిన చిన్నారి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేశారు. అనంతరం బాలల సదనం పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం రూ.10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందన్నారు. బాలల సదనం పిల్లలకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఇతర రికార్డులను లాకర్లలో భద్రపరచాలని ఆదేశించారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రోల్యాబ్ సందర్శనార్థం టూర్‌కు వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ భారతీరాణి, జిల్లా మహిళ శిశుసంక్షేమాధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, సీడీపీవో వీరభద్రమ్మ, డీసీపీవో విష్ణువందన పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే వ్యాధి నిరోధక శక్తి పెంపు

జిల్లా వ్యాక్సినేషన్ మేనేజరు రమణ

రఘునాథపాలెం, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ముర్రుపాలను బిడ్డలకు ఇవ్వటం ద్వారా పిల్లలకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, తల్లులు ఎటువంటి అపోహాలకు గురికాకుండా ముర్రిపాలను బిడ్డలు పుట్టిన వెంటనే తాగించాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజరు వెంకటరమణ సూచించారు.శనివారం మంచుకొండ పీహెచ్‌సీ పరిధిలోని బాలాజీనగర్, పాండురంగాపురం, బల్లేపల్లి, ప్రశాంతినగర్‌లో నిర్వహించిన వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. ఏఎన్ఎంలు రమాదేవి, భారతమ్మ, రాధా, ప్రమీల, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంకలెక్టరేట్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న 17వైద్య పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లాఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్ తెలిపారు.గైనకాలజీ 6 పోస్టులు, అనస్తీషియా3, ఆప్తాల్మజీ 2, ఈఎన్టీ 1, జనరల్ మెడిసిన్ 1, జనరల్ సర్జన్1 , పిడియాట్రిక్స్ 2, డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులు1 ఖాళీలున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లోని జిల్లాఆస్పత్రుల ప్రధాన కార్యాలయం 1వ ఫ్లోర్‌లో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

ఘనంగా స్వామివారి శాంతి కల్యాణం

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని లక్ష్మీనరస్నింహస్వామి 18వ వార్షిక పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి ఘనంగా శాంతి కల్యాణం నిర్వహించారు. ఉదయం కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామిని దర్శించారు.

30ఏళ్లకోసారి భూసర్వే చేయాలి

భూమి సునీల్

కామేపల్లి, ఆగస్ట్ 2(ఆంధ్రజ్యోతి): ముప్పైఏళ్లకోసారి భూములు సర్వే చేయాలని, 80ఏళ్లు అవుతున్నా ఇంతవరకు ఒకసారి కూడా సర్వే చేయలేదని వ్యవసాయ కమిషన్ సభ్యుడు, భూభారతి రూపకర్త భూమి సునీల్ అన్నారు. లీఫ్స్‌సంస్థ ఆధ్వర్యంలో శనివారం పాత లింగాల ఓ రైతువ్యవసాయ భూమిలో వేసిన పంటను పరిశీలించారు. విత్తన చట్టం, ఒప్పంద వ్యవసాయ సాగుపై రైతులకు వివరించారు. అనంతరం కామేపల్లి రైతువేదికలో రైతులతో సమావేశంలో ఏర్పాటు చేశారు. గత పాలకులు ధరణిలో తప్పిదాల వలన రైతులు ఇబ్బందులకు గురైయ్యారు. అందుకే ప్రభుత్వం లైసెన్స్‌డ్ కలిగిన సర్వేయర్లతో సర్వే చేసేందుకు పూనుకుంది. విడతల వారిగా 11894 గ్రామాల్లో భూభారతి చట్టం ద్వారా సర్వే చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రైతు కమీషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, వ్యవసాయకమిషన్ ఓఎస్డీ హరిప్రసాద్, రాజేందర్‌రెడ్డి, ఎఎంసీ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని నివారించండి..

భక్తరామదాసు సర్వీసు సొసైటీ అధ్యక్షుడు వెంకటరామారావు

నేలకొండపల్లి,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి)ప్రతీఒక్కరూ మొక్కలను పెంచాలని తద్వారా కాలుష్యాన్ని నివారించటానికి కృషి చేయాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం దాదాపుగా 200 మామిడి మొక్కలను పైనంపల్లి, బోదులబండ, నేలకొండపల్లిలో అందించారు. మామిడి మొక్కలను నేలకొండపల్లికి చెందిన మల్లికార్జునా మెడికల్స్ యజమాని ఓరుగంటి నారాయణరావు వితరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి గెల్లా వెంకటరమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, మాజీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, పొన్నగాని శ్రీనివాస్, గెల్లా జగన్మోహన్‌రావు, యలమద్ది లెనిన్ సభ్యులు వచ్చా తిరుపతయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, చిట్లా భాస్కరరెడ్డి, షేక్.అహ్మద్, వరగాని జగదీష్, కొంగర నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియారిటీ జాబితాలో అభ్యంతరాలు తెలపాలి

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల జోనల్ సీనియారిటీ లిస్టులో అభ్యంతరాలుంటే తెలపాలని జిల్లా విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 5గంటల లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ ఫిర్యాదులు అందించాలని చెప్రాట. విద్యాశాఖ అధికారులు తెలిపారు.

నేడు ఉద్యోగ సమ్మేళన సమావేశం

ఖమ్మంరూరల్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): నేడు ఏదులాపురం మునిసిపాలిటి పరిధిలో టీసీవీరెడ్డి ఫంక్షన్‌హాల్లో ఆదివారం ఉద్యోగ సమ్మేళన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్.విజయ్, ఎర్రమళ్ల శ్రీనివాసరావు, ఊడుగు వెంకటేశ్వర్లు శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. మునిసిపాలిటిలో ప్రధాన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురానున్నట్లు తెలిపారు. ఉద్యోగులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

తిరుమలాయపాలెం, ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వర్షాకాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా వైద్యసిబ్బంది చర్యలు చేపట్టాలని డీపీవో ఆశాలత తెలిపారు. శనివారం మండలంలోని అజ్మీరతండాలో పర్యటించారు. అక్కడ డెంగీ కేసులు నమోదు కావడంతో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంటింటి సర్వే చేపట్టి రక్తనమూనాలు సేకరించి అవసరమైన వారికి మందులు అందించాలని డీపీవో ఆశాలత ఆదేశించారు. అలాగే ప్రతీ గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సకాలంలో ఇంటిపన్నులు వసూలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో సిలార్‌సాహెబ్, ఎంపీవో సూర్యనారాయణ, కార్యదర్శులు రమేష్, అనూష, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వైద్యానికి ప్రత్యేక సౌకర్యం

ప్రారంభించిన పోలీసు కమిషనర్ సునీల్‌దత్, స్కూల్ చైర్‌పర్సన్ నిష్టాశర్మ



వైద్యశాల గదిని ప్రారంభిస్తున్న సీపీ సునిల్‌దత్ , నిష్టాశర్మ

ఖమ్మంక్రైం, ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): నగరంలోని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ గదిని శనివారం పోలీసుకమిషనర్ సునిల్‌దత్, స్కూల్ చైర్‌పర్సన్ నిష్టాశర్మ ప్రారంభించారు. ఈసందర్భంగా నిష్టాశర్మ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాలను వివరించారు.పాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్యసమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితులలో వైద్యసహాయం పొందేందుకు ఈ ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఏడీసీపీ కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్‌ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

'హార్వెస్టు'లో విద్యార్థుల ఎన్నికలు



ఎన్నికలను పరిశీలిస్తున్న రవిమారుత్

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని హార్వెస్టు పాఠశాలలో శనివారం విద్యార్థుల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు ఈవీఎం ఓటింగ్ విధానంలో నిర్వహించామని విద్యాసంస్థల కరస్పాండెట్ రవిమారుత్ ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలలో 6నుంచి 10తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలను అభినందించారు. ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా వి.ఎస్ఎన్ మూర్తి వ్యవహరించారు.

వైద్యసేవల్లో బీవీకే,సీపీఎం రెండో కమిటీ ఆదర్శం

ఖమ్మంసంక్షేమవిభాగం,ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఉద్యమాలతో పాటుగా వైద్యసేవలు అందించటం బోడేపూడి విజ్ఞాన కేంద్రం, ఖమ్మం రెండో పట్టణ కమిటీ ప్రత్యేకత అని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్‌లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

'స్మార్ట్ కిడ్జ్'లో స్నేహితుల దినోత్సవం



ఫ్రెండ్ షిప్ డే వేడుకలలో విద్యార్థులు

ఖమ్మం ఖానాపురంహవేలి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలోనూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో స్నేహ బంధాల విలువలను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండలంలో కందాళ పర్యటన



చిన్నారిని దీవిస్తున్న కందాళ

నేలకొండపల్లి,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో పలు గ్రామాల్లో మాజీ ఎమెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పర్యటించారు. మండల కేంద్రానికి చెందిన పేరాల సత్యనారాయణ(గాంధీ)మనవడు జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారి హన్విత్‌రామ్‌ను ఆశీర్వదించారు. అనంతరం గువ్వలగూడెంలో ఇటీవల మృతి చెందిన వంగూరి కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎమ్మెస్ డైరెక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,నాయకులు అనగాని నర్సింహారావు, మరికంటి రేణుబాబు, గొలుసురవి,కనకప్రసాద్, చాగంటి మధుసూదన్‌రావు, శాఖమూరి సతీష్, బొల్లికొండ వెంకటనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మంమార్కెట్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రూ.22 లక్షలు విలువ చేసే 88 చెక్కులను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి లబ్ధిదారులకు అందించారు.

7న పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

» కమిటీ సభ్యుడు రవిమారుత్



మాట్లాడుతున్న రవిమారుత్

ఖమ్మంఖానాపురంహవేలి, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): పాలస్తీనా ప్రజలకు మద్దతుగా 7న నగరంలో సంఘీభావ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు సంఘీభావ కమిటీ సభ్యులు రవిమారుత్, కాకి భాస్కర్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాలస్తీన్‌పై ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో 18,500 మంది చిన్న పిల్లలు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులను అరికట్టేందుకు అంతర్జాతీయంగా వత్తిడి పెంచాలని కోరారు. సీపీఐ,సీపీఎం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, దండి సురేశ్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ అమెరికా ప్రోత్సహకంతోనే ఇజ్రాయిల్ ఇటువంటి దాడులు చేస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులు కదలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు కోలా లక్ష్మీనారాయణ, పాషా, సీవై పుల్లయ్య, జాని మియా, విక్రమ్, విజయ్‌దేవిరెడ్డి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

ఇందు మూలంగా సమస్త ప్రజలకు, నా క్లయింట్ అయిన **కటాబత్తుని రాజేంద్రకుమార్**, S/o:శోభనాద్రి, R/o: హైదరాబాద్ వారి సంజాయిషీ తో తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ అయిన **కటాబత్తుని రాజేంద్ర కుమార్**,S/o. శోభనాద్రి, R/o హైదరాబాద్ గారు, దిగువ తెలిపిన నోటీసు షెడ్యూల్ అస్తిని, ది.20.07.2013న రిజిస్టర్ దాక్యుమెంట్ నెంబర్ 4295/2013 ద్వారా కొనుగోలు చేసి హక్కు భుక్తములతో పూర్తి స్వాధీనంలో ఉన్నారు. ఇట్టి నోటీసు షెడ్యూలు అస్తి పై గౌరవ ప్రధాన సీనియర్ సివిల్ కోర్టు, ఖమ్మం లో OS. No. 683/2014 మరియు OS.No.250/2006 అను రెండు కేసులు పెండింగులో ఉన్నవని తెలుసుకుని, ఇట్టి కేసులలో ఇంప్లీడ్ అయినాడు. ఇట్టి రెండు కేసులు కూడా పైన తెలిపిన కోర్టు వారి వద్ద పెండింగులో ఉన్నప్పటికిని కొందరు దురుద్దేశంతో నోటీసు షెడ్యూల్ అస్తిని ఇతరులకు అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు అని తెలిసినది. ఇట్టి నోటీసు అస్తి నా క్లయింట్ పేరుపై నమోదు కాబడి, నా క్లయింట్ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నది. కావున నా క్లయింట్ అనుమతి లేకుండా, ఇట్టి అస్తిపై చేసే ఎటువంటి క్రయ విక్రయాలు గానీ, అగ్రిమెంట్లు కానీ చెల్లనేరవు అని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయుటమైనది.

నోటీసు షెడ్యూల్ అస్తి : నేలకొండపల్లి రెవిన్యూ మండలం, నేలకొండపల్లి గ్రామపంచాయతీలో గల ఖాళీ నివాస స్థలము SY.No.219/1 పింజుమల్లై, కూలగొట్టిన ఇంటి నెంబర్ 1-41, 655.55 చదరపు గజముల నివాస స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్రాజాపత్ మురళి గారి ఖాళీ స్థలము / ఇల్లు, వంచెర్ల దేవీప్రసాద్ గారి గృహము మరియు చెరువు నరసింహారావు గారి ఖాళీ స్థలము / ఇల్లు మరియు కర్నాటి రవీంద్ర గారి ఖాళీ స్థలం. **పడమర :** కాట్రగడ్డ శ్రీనివాసరావు గారి ఖాళీ స్థలం. **ఉత్తరం:** R&B రోడ్డు, **దక్షిణం:** కొండసాని ఉమామహేశ్వరరావు గారి ఇల్లు / ఖాళీ స్థలం

ఏడునూతల శ్రీనివాసరావు,
ఏడునూతల అనురాధ,
న్యాయవాదులు ,ఖమ్మం.
సెల్ నెంబర్ : 98490 39167

పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంరూరల్,ఆగస్టు2(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ్రమపాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోరుతూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలనుశనివారం సందర్శించారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పలయ్య,నాయకులు మల్సూర్, వంశీ, రామనాథం, బాలరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

షాదీఖానా పనులు పూర్తి చేయాలి

ఖమ్మంచర్చికాంపౌండ్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంనగరంలోని సీక్వెల్ వద్ద ప్రారంభించిన షాదీఖానా పనులను వెంటనే పూర్తి చేయాలని ఇన్సాఫ్ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే సైదా అన్నారు. శనివారం నగరంలోని నిజాంపేటలోని ఇన్సాఫ్‌జిల్లా కమిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం షాదీఖానా మంజూరు చేసినప్పటికీ పిల్లర్ల వరకు నిర్మించి అసంపూర్తిగా వదిలివేశారన్నారు. ముస్లింలో అర్హతగల వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని,కబరస్తాన్‌కు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే యాకుబ్, సమద్, జాని, అక్బర్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్

ఖమ్మంలీగల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికారసంస్థ, అఖిల కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.రాజగోపాల్ ప్రారంభించారు. కోర్టు హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. తరచూ కంటికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవటం అవసరం అని అన్నారు. న్యాయాధికారులు, న్యాయశాఖ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు కె.ఉమాదేవి, వెంపటి అపర్ణ, దేవినేని రాంప్రసాదరావు,ఎం.అర్చన కుమారి, యం.కల్పన, వి.శివరంజని, టి.మురళీమోహన్, కాసరగడ్డ దీప, వి.మాధవి, బి.నాగలక్ష్మి, అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ డాక్టర్ కుతుంబాక అఖిల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్

కిస్తీ కట్టకుంటే వేలమే!

(5వ పేజీ తరువాయి)

ఆగిపోయాయని పంచాయతీ సెక్రటరీలు చెబుతున్నారు. ఇంకా సుమారు రూ.15లక్షల వరకు కిస్తీలు చెల్లించాల్సి ఉంది. దీంతో పంచాయతీల్లో నిధుల్లేక ట్రాక్టర్ల కిస్తీ వాయిదాల చెల్లింపు భారంగా మారింది. దీంతో బ్యాంకర్లు కిస్తీలు చెల్లించని పంచాయతీ ట్రాక్టర్లను జప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. బ్యాంకు నిబంధనల ప్రకారం జప్తు చేసిన ట్రాక్టర్లను బహిరంగ వేలం వేసి, వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఖాతాల్లో జమ చేసుకుంటాయి.

నిధులు లేవు.. ఆదాయం రాదు..

పెద్ద పంచాయతీలలో గత కొన్ని నెలలుగా చెత్త సేకరణ నత్తనడకన సాగుతుండగా, చిన్న పంచాయతీల్లో పూర్తిగా నిలిచిపోయింది. కిస్తీలు చెల్లించలేక, మరమ్మతులు చేయించలేని పరిస్థితి ఉండడంతో.. ఆదాయం లేక పల్లెల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. సర్పంచ్, పాలకవర్గాలు లేకపోవడంతో పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి నిధులు లేకపోగా.. పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. ట్రాక్టర్లతో ఆదాయం లేకపోగా వాటితో ఆర్థిక భారం మాత్రం తప్పడం లేదని అధికారులు వాపోతున్నారు. హరితాహారం మొక్కలకు ఏడాది పొడవునా నీరు అందించే వీలుపడదు. కేవలం మూడునెలలకు మాత్రమే మొక్కకు రూ.1.40పైసల వంతున మాత్రమే చెల్లిస్తారు. ఇక చెత్త సేకరణతో పంచాయతీకి ఎలాంటి ఆదాయం ఉండదు. కానీ ట్రాక్టర్లకు ప్రతినెలా కనీసం రూ.10వేల వరకు డిజిల్ ఖర్చులు, డ్రైవర్‌కు రూ.5వేల వేతనం, చిన్నచిన్న మరమ్మతులు ఖర్చులు కలిపి ప్రతినెలా రూ.20వేల వరకు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక కిస్తీల రూపంలో కొనుగోలు చేసిన పంచాయతీలు ప్రస్తుతం వాటిని చెల్లించేందుకు నానా తంటాలు పడుతున్నాయి. చేసేదీ లేక పంచాయతీల్లో ట్రాక్టర్లు పని లేక మూలన పడుతున్నాయి. ఫలితంగా ట్రాక్టర్లతో చెత్తను తరలించే పరిస్థితులు ప్రస్తుతం పల్లెల్లో లేకుండా పోయాయి.

ఆంధ్రజ్యోతి
ZONE
ఆదివారం 3 ఆగస్టు 2025
వైరా-మధిర
సత్తుపల్లి
8
WYRA, MADHIRA, SATHUPALLY
● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి



ప్రతీవారం పుణ్యక్షేత్రాల దర్శనం: ఆర్టీసీ డీఎం

సత్తుపల్లిరూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రతీ శనివారం వాడపల్లి దర్శనార్థం పుణ్యక్షేత్రాల దర్శనాన్ని ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. శనివారం తెల్లవారుజామున డిపో నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో 42మంది భక్తులు వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి బయల్దేరి వెళ్లారు. తొలుత పిఠాపురం శక్తిపీఠం, పాదగయ, కుమారస్వామి ప్రతిష్ఠ, శివ పంచారామాలయం, సర్పవరం, 108దివ్యదేశం, నారద ప్రతిష్ఠ, భావనారాయణ ఆలయం, బిక్కవోలు వినాయకుడు దర్శనం అనంతరం వాడపల్లి చేరుకుని ఇదే రోజు రాత్రికి సత్తుపల్లి చేరుకుంది. భక్తులు వాడపల్లి పుణ్యక్షేత్రంతో పాటు విహార యాత్రలు, పెళ్లిలు, ఇతర అవసరాల నిమిత్తం ప్రత్యేక బస్సుల కోసం 98666 19189సంప్రదించాలని ఆమె కోరారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న జేఎస్ఆర్ అధినేత శ్రీనివాసరావు

కల్లూరు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, రఘునాథబంజర గ్రామాల్లో శనివారం జెఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సదరు ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు చేతుల మీదగా నూతన దుస్తులను పలువురుకార్మికులకు అందజేశారు. ట్రస్ట్ అధినేత శ్రీనివాసరావు మాట్లాడతూ.. సమాజంలో ప్రజలకు సేవలందిస్తున్న పంచాయితీ కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తూము నరిసింహారావు, విజయదాసు, వైకుంఠపు బాబురావు, మండల పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు మాగంటి రాజశేఖర్, అంగన్వాడీ టీచర్లు, వి పద్మ, కె యశోద, గ్రామ పంచాయితీ సిబ్బందిలు పాల్గొన్నారు.

నానో యూరియా, డీఏపీని వాడాలి

వైరా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతులు నానోయూరియా, డీఏపీ వాడకాన్ని చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసిరి పుల్లయ్య సూచించారు. శనివారం మండలంలోని సోమవరం గ్రామంలో నానోయూరియా, నానోడీఏపీ క్షేత్ర ప్రదర్శనలో పుల్లయ్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. మధిర వ్యవసాయ పరిశోధనస్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాంప్రసాద్, ఉద్యానవన, పట్టుపరిశ్రమశాఖ అధికారి వేణు, వైరా కేవీకే ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ టి.పావని, వ్యవసాయశాఖ అధికారి మయాన్ మంజుఖాన్, శాస్త్రవేత్తలు చైతన్య, పణిశ్రీ, డి.శ్రీనివాస్, విజయ్, ఏఈవో మేడా రాజేష్, రైతులు పాల్గొన్నారు.

రైతుల కోసమే విద్యుత్‌శాఖ పొలంబాట

వైరా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతుల ఇబ్బందుల సత్వర పరిష్కారం కోసమే విద్యాశాఖ పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టిందని ఖమ్మం ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసాచారి పేర్కొన్నారు. వైరా మండలంలోని దాచాపురం గ్రామంలో శనివారం నిర్వహించిన విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులతో మాట్లాడారు. పొలంబాటలో కిందకు వేలాడుతున్న లైన్లను, ఒరిగిన కరెంట్ స్తంభాలను సరిచేయడం, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకు పెంచటం, ట్రాన్స్‌ఫార్మర్ల ఓవర్‌లోడ్‌ను నివారించటం, రైతులు అనుసరించాల్సిన భద్రతా చర్యలు, మోటర్లకు కెపాసిటర్ల ఉపయోగం, అధిక లోడ్ క్రమబద్ధీకరణ గురించి వివరించారు. వైరా ఏడీఈ కిరణ్‌కుమార్, ఏఈ పాలేటి వెంకటసాయికుమార్, లైన్‌మెన్ పాషా, రైతులు వెంకటేశ్వర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లాస్‌రూం ఇంగ్లీష్ పుస్తకం ఆవిష్కరణ

పెనుబల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల వ్యాకరణంతో పెద్దగా అవసరం లేకుండానే స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవచ్చని రచయిత రాంప్రదీప్ తెలిపారు. శనివారం పెనుబల్లి మండలం ముత్తగూడెం జడ్పీఉన్నత పాఠశాలలో ఆయన రచించిన క్లాస్‌రూం ఇంగ్లీష్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంగ్లీష్ నేర్చుకునే సమయంలో దొరిలే వ్యాకరణ దోషాల గురించి ఆందోళన చెందవద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె.మోహన్‌రావు, ఆంగ్ల ఉపాధ్యాయుని కె.నవదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదిని కోరితే ఏర్పాటు చేస్తాం

» జిల్లా న్యాయాధికారి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్థోమతలేని వారు కోరితే న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని 6వ అదనపు జిల్లా న్యాయాధికారి మారగాని శ్రీనివాస్ తెలిపారు. సత్తుపల్లి మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్ జైల్‌లో ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీల యోగక్షేమాలు, వారికి అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. చట్టాలపై అవగాహన లేక నేరస్థులుగా మారి జైలుపాలవుతున్నారని, జైలు నుంచి బయటకు వెళ్లిన తరువాత తమ నడవడిక మార్చుకుని కష్టపడి బతకడం అలవరచుకోవాలని చెప్పారు. నేరాల వైపు అడుగులు వేయకుండా సత్ప్రవర్తనతో మెలగాలంటూ పోస్కో, ఎన్‌డీపీఎస్, వినియోగదారులు, సమాచార హక్కు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జీ వడ్డే లావణ్య, సబ్ జైల్ సూపరింటెండెంట్ ఉబ్బల కుటుంబరాజు, న్యాయవాదులు బొర్రా వెంకట్రావ్, నల్లగట్ల విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీ సారథ్యం మధిర వాసికేనా?

» గతంలో పదవిని నిర్వర్తించిన ముగ్గురు..
» అధ్యక్షుడిగా ఉంటూనే మృతి చెందిన ఐతం

మధిర, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ పీఠం ఈ సారి మధిర నాయకులదే దక్కుతోందంటూ ప్రచారం సాగుతోంది. పోరాటాల పురిటి గడ్డ అయిన మధిర నుంచి గతంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ముగ్గురు పనిచేయగా ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి హోదాలో మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. ఈ క్రమంలో నాలుగో సారి మధిరకు చెందిన వారికే డీసీసీ పీఠం దక్కడం ఖాయమని తెలుస్తోంది. ఖమ్మం జిల్లా ఏర్పడ్డాక మొదటి సారి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా కొలిపాక కిషన్ రావు 1954 నుంచి 1955 వరకు పనిచేయగా.. ఆ తరువాత రెండోసారి అధ్యక్ష పదవి మధిరకే దక్కింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడిగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా మధిర ప్రాంతంలో పోరాటానికి నాయకత్వం వహించిన బోనకల్ మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి సత్యనారాయణ రావు 1956 నుంచి 1957 వరకు పనిచేశారు. ఆ తరువాత ఆయన 1957 నుంచి 1962 వరకు ఆయన మధిర ఎమ్మెల్యేగా కూడా పని చేశారు. ఆ తరువాత జిల్లా తొలిమంత్రిగా పనిచేసిన మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన శీలం సిద్ధారెడ్డి 1960 నుంచి 1962 వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేయడమే కాకుండా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై కాసు బ్రహ్మానంద రెడ్డి కేబినెట్‌లో ఖమ్మం జిల్లా నుంచి తొలి మంత్రిగా పని చేశారు. టీడీపీ ఆవిర్భావం, 1983 ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనాన్ని తట్టుకుని మధిర ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2015లో మూడోసారి మధిరకు డీసీసీ పీఠం దక్కింది మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు ఐతం సత్యం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా 2015 నుంచి పదవిలో ఉంటూనే 2018లో మృతి చెందారు, డీసీసీ అధ్యక్షునిగా సత్యంను నాటి సీఎల్పీ నేతగా ఉన్న



గతంలో అధ్యక్షులుగా చేసిన వారు (ఫైల్)



వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు చేశారు. ఇక ప్రస్తుతం భట్టి కాంగ్రెస్‌లో కీలకమైన నాయకుడిగా.. డిప్యూటీ సీఎంగా ఉండడంతో మరోసారి డీసీసీ పీఠం మధిరకు దక్కుతుందని పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం సాగుతోంది. మధిర నియోజకవర్గంలో భట్టికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీనే అంటిపెట్టుకున్న మధిర మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ మధిర మండలం మడుపల్లికి చెందిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆ పీఠం దక్కడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు.

అన్నం, కూరలు బావుంటున్నాయా: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): 'మీ టీచర్లు కొడతారా మిమ్మల్ని... అన్నం, కూరలు బావుంటున్నాయా'... అంటూ చిన్నారులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆప్యాయంగా పలకరించారు. మండలంలోని కిష్టారం ప్రాథమిక పాఠశాలలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో పాఠశాలకు స్కూల్ బల్లాలు, ర్యాక్స్, బీరువాలు, కుర్చీలను ఆమె చేతులమీదుగా అందజేశారు. తాను కూడా అందరి లాగే ఇలా నేలపై కూర్చునే చదువుకున్నానని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకుని డాక్టర్ అయ్యాయని, విద్యార్థులందరు కూడా ఎంతో ఉత్తములుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఇంటికెళ్లగానే బుక్స్ పక్కనపడేసి సెల్‌ఫోన్ చూస్తూ ఉంటే చదువు బుర్రకు ఎక్కదని, తల్లీదండ్రులకు పనుల్లో సహాయంగా ఉండాలని, ఆటపాటల్లో ఉత్తమంగా రాణిస్తూ టీచర్లు చెప్పినట్లుగానే వినాలని ఆకాంక్షించారు.



బెంచీలు అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని అందరు ప్రయోజకులు అయితే తమకెంతో గర్వంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, కిష్టారం ఓసీ పీవో ఎంవీ.నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఉడతనేని అప్పారావు, నరుకుళ్ల అప్పారావు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లాలాపురం వాసికి డాక్టరేట్



ఇమ్మడి శ్రీనివాస్

కొణిజర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లాలాపురం గ్రామానికి చెందిన ఇమ్మడి సత్యనారాయణ, నాగమణి దంపతుల కుమారుడు ఇమ్మడి శ్రీనివాస్‌కు తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి శుక్రవారం డాక్టరేట్‌ను అందుకున్నారు. విశ్వవిద్యాలయం ఆంగ్ల సాహిత్య ప్రొఫెసర్ తిల్లయికరసి పర్యవేక్షణలో అమెరికన్ సాహిత్యంలో డాక్టరేట్ లభించింది. శ్రీనివాస్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు. విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్‌గా ఎదగడమే తన లక్ష్యమని శ్రీనివాస్ తెలిపారు.

'పోడు'ను అడ్డుకున్న అధికారులు

పెనుబల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి మండలం తాళ్లపెంట ఈస్ట్ బీట్‌లో లింగగూడెం గ్రామానికి చెందిన కొందరు పోడు వ్యవసాయాన్ని సాగుచేసేందుకు ప్రయత్నించగా శనివారం అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. పోలీసుల సమక్షంలో అటవీ, రెవెన్యూశాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు ఆ భూమికి సంబంధించిన పత్రాలను రెవెన్యూ అధికారులకు చూపించగా ఆ భూమి రిజర్వు ఫారెస్ట్‌కు చెందిన భూమిగా సర్వే అధికారులు నిర్ధయించారు. ఈభూమికి సంబంధించి పోడుసాగుదారులు తమ వద్ద ఎలాంటి పత్రాలు లేవని, సాగుకు సంబంధించి నాలుగురోజుల్లో పత్రాలను సమర్పిస్తామని పోడుసాగుదారులు గడువు అడిగారు. జాయింట్ సర్వే నిర్వహించి ఒక కొలిక్కి వచ్చేవరకు పోడు వ్యవసాయదారులు, అటవీశాఖ అధికారుల ముందుకు వెళ్లరాదనిక అధికారులన్నారు.

రైతుల కోసమే భూ భారతి: భూమి సునీల్



భూమి సునీల్, గోపాల్‌రెడ్డి, తదితరులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే

కారేపల్లి, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): భూ భారతి చట్టం ప్రతి రైతుకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రోద్బలంతో లీఫ్ సంస్థ ఆధ్వర్యంలో భూ భారతిని రూపొందించడం జరిగిందని రూపకర్త భూమి సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పాయిగూడెంలోని రైతు వేదికలో సాగున్యాయ యాత్రలో భాగంగా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భూమి సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న చట్టాలను రైతులే వాడుకోవడంలేదన్నారు. రైతుల మేలుకోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతుల కోసం 124 భూమిచట్టాలు, 50 వ్యవసాయ చట్టాలు ఉన్నాయన్నారు. ధరణితో లక్షలాది మంది రైతులు నష్టపోతున్నారని, సంవత్సరంన్నర పాటు కష్టపడి భూ భారతి చట్టంఅమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని రైతులు సక్రంగా వినియోగించుకోవాలన్నారు. చట్టంపై పూర్తిఅవగాహన కల్పించారు. సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఎంఈవో బట్టుఅశోక్, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నకోరుకొండిలో వనమహోత్సవ కార్యక్రమం

కల్లూరు, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో శనివారం విశ్రాంత ఉన్నత అధికారుల బృందం, స్థానిక ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించారు. ఈ వనమహోత్సవ కార్యక్రమంలో తాము సైతం అంటూ భాగస్వాములైన విశ్రాంత ఆర్‌అండ్‌బి చీఫ్ ఇంజనీర్ చిన్నపుల్లాదాసు, విశ్రాంత ఏఎస్ఐ కుమ్మరి రామారావు, విశ్రాంత విద్యుత్‌శాఖ డిఈ నరిసింహారావు, బ్యాంకు మేనేజర్ చలమల సత్యనారాయణల సహకారంతో, స్థానిక ప్రజలు సమన్వయంతో పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. గ్రామంలోని ప్రధాన వీధులు, రామాలయం వద్ద, వైకుంఠధామం, శ్రీ వేణుగోపాలస్వామి, శివాలయం ప్రాంగణాల్లో, ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో విరివిగా మొక్కలు నాటారు. అందులో నీడ నిచ్చే, పూల రకాలకు సంబంధించి సుమారు 250 పైగా మొక్కలు నాటారు. ఇలా రోజంత ఈ వనమహోత్సవంలో విశ్రాంత అధికారుల బృదం, ప్రజలంత ఏకమై ఉత్సాహంగా తరలి వచ్చి విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేష్, ప్రముఖులు బూదాటి నారపరెడ్డి, కొంగర రామకృష్ణ, చినాల వెంకటేశ్వరరావు, శ్రీను, కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

» తాతా మధు, సండ్ర వెంకటవీరయ్య

తల్లాడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య డిమాండ్ చేశారు. శనివారం తల్లాడ మండలం నారాయణపురంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి ఆర్డినెన్స్ డ్రామా ఆడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాన్ని అవలంబిస్తోందని విమర్శించారు. తమిళనాడు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం నాటి ముఖ్యమంత్రి జయలలిత తరహాలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రాజ్యాంగం షెడ్యూల్9లో చేర్చేందుకు అఖిలపక్ష పార్టీలతో కలిసి పోరాడాలని వారు కోరారు. బీసీ రిజర్వేషన్లను సాధించే విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న అనాలోచిత విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ పదేళ్లపాలనలో ఎన్నడు లేని విధంగా యూరియా కోసం చెప్పులు వరుసలో పెట్టాల్సిన దుస్థితి దాపురించిందని వారు తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో పరిశుభ్రత పచ్చదనంలో దేశంలో 90శాతం అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి వస్తే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో డెంగీ, చికెన్‌గున్యా, విషజ్వరాలు వంటి వ్యాధులతో ప్రజలు తల్లిడిల్లిపోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వాగ్దానాలు నమ్మి మోసపోయామని కేసీఆర్ సుపరిపాలనను కోల్పోయామనే భావన ప్రజల్లో బలంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్, సొసైటీ వైస్‌ఛైర్మన్ కటికి నరసింహారావు, మండల నాయకులు కేతినేని చలపతిరావు, జీవీఆర్, వజ్రాల రామిరెడ్డి, బద్దం కోటిరెడ్డి, మువ్వా మురళీధరరావు,నాయుడు శ్రీనివాసరావు, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, శివారెడ్డి, వనిగండ్ల అవోక్, తూము శ్రీనివాసరావు, బానోతు మోహన్, షేక్ ఈసుబ్, కోపెల కనకయ్య, కాంపాటి జమలయ్య పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న తాత మధు, సండ్ర

గురుకులం.. సమస్యలమయం

» విద్యలో ఉత్తమం.. సౌకర్యాల లేమితో సతమతం
» సమస్యలను పరిష్కరించాలని వేడుకోలు

బోనకల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల పిల్లల కోసం నాటి ప్రభుత్వం 2008లో మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే బోనకల్‌లోని పాత ఎన్ఎస్పీ క్వార్టర్స్ స్థలంలో ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో అడ్మిషన్లు తీసుకొని తరగతులను ప్రారంభించింది. శిథిలావస్థలో ఉన్న ఎన్ఎస్పీ క్వార్టర్ల గదుల్లోనే విద్యాబోధనతోపాటు పాఠశాలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను నిర్వహించేవారు. ఎన్నో సమస్యలతో అవస్థలు పడుతుండగా కాల క్రమేణా కొన్ని తరగతి గదుల నిర్మాణం చేపట్టారు. కొంత మేరకు ఇబ్బందులు తొలగినా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు లేక విద్యార్థులు నేటికి సమస్యలతోనే సతమతమవుతున్నారు.

సౌకర్యాల లేమితో విద్యార్థుల అవస్థలు

ప్రస్తుతం ఎంజేపీ గురుకుల బాలుర పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వరకు మొత్తం 388 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యాబోధనకు గానూ 9 తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి. తరగతికి రెండు సెక్షన్లు ఉన్నాయి. మొత్తం 12 సెక్షన్ల తరగతుల నిర్వహణకు గానూ ఇంకా 4 గదుల అవసరం ఉంది. విద్యార్థులు సామన్లు పెట్టుకునేందుకు డార్మెటరీ గది లేకపోవడం వల్ల విద్యాబోధన చేసే తరగతిలోనే వారి సామన్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకోసం రెండు డార్మెటరీ గదులు కావాల్సి ఉంది. సరిపడ గదులు లేక పోవడం వల్ల విద్యార్థులను డైనింగ్ హాల్‌లో కూర్చోబెట్టి తరగతులను నిర్వహిస్తున్నారు. టాయ్‌లెట్స్ 18 మాత్రమే ఉన్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు ఉండడం వల్ల సరిపడ టాయ్‌లెట్స్ లేక నానా అవస్థలు పడుతున్నారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక క్వార్టర్స్ లేవు. తరగతి గదుల ముందు శిథిలావస్థలో ఉన్న కట్టడం ఉంది. దీనిని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



తరగతిలోనే సామన్లు పెట్టుకున్న దృశ్యం, శిథిలావస్థలో భవనం

ఒకవైపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి, సహచర ఉపాధ్యాయుల కృషితో మంచి ఫలితాలను సాధిస్తున్నారు. రెండేళ్లుగా పాఠశాల పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఇక్కడ చదివిన విద్యార్థులు మంచి మార్కులతో మండలంలో ప్రథమ, ద్వితియ స్థానాల్లో నిలిచారు. 15 మందికి పైగా పది విద్యార్థులు ఈ ఏడాది ఫలితాల్లో 500 మార్కులకు పైగా సాధించారు. చదువుతోపాటు క్రీడల్లో కూడ రాణిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతున్నారు. సరస్వతి నిలయంగా మంచి పేరున్న ఈ పాఠశాలలో పూర్తి సౌకర్యాలను కల్పిస్తే విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని, ఆ దశగా ప్రజా ప్రతినిధులు సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

కిస్తీ కట్టకుంటే వేలమే!

(5వ పేజీ తరువాయి)

ఆగిపోయాయని పంచాయతీ సెక్రటరీలు చెబుతున్నారు. ఇంకా సుమారు రూ.15లక్షల వరకు కిస్తీలు చెల్లించాల్సి ఉంది. దీంతో పంచాయతీల్లో నిధుల్లేక ట్రాక్టర్ల కిస్తీ వాయిదాల చెల్లింపు భారంగా మారింది. దీంతో బ్యాంకర్లు కిస్తీలు చెల్లించని పంచాయతీ ట్రాక్టర్లను జప్తు చేసేందుకు సిద్ధమయ్యారు. బ్యాంకు నిబంధనల ప్రకారం జప్తు చేసిన ట్రాక్టర్లను బహిరంగ వేలం వేసి, వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఖాతాల్లో జమ చేసుకుంటాయి.

నిధులు లేవు.. ఆదాయం రాదు..

పెద్ద పంచాయతీలలో గత కొన్ని నెలలుగా చెత్త సేకరణ నత్తనడకన సాగుతుండగా, చిన్న పంచాయతీల్లో పూర్తిగా నిలిచిపోయింది. కిస్తీలు చెల్లించలేక, మరమ్మతులు చేయించలేని పరిస్థితి ఉండడంతో.. ఆదాయం లేక పల్లెల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. సర్పంచ్, పాలకవర్గాలు లేకపోవడంతో పంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి నిధులు లేకపోగా.. పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. ట్రాక్టర్లతో ఆదాయం లేకపోగా వాటితో ఆర్థిక భారం మాత్రం తప్పడం లేదని అధికారులు వాపోతున్నారు. హరితాహారం మొక్కలకు ఏడాది పొడవునా నీరు అందించే వీలుపడదు. కేవలం మూడునెలలకు మాత్రమే మొక్కకు రూ.1.40పైసల వంతున మాత్రమే చెల్లిస్తారు. ఇక చెత్త సేకరణతో పంచాయతీకి ఎలాంటి ఆదాయం ఉండదు. కానీ ట్రాక్టర్లకు ప్రతినెలా కనీసం రూ.10వేల వరకు డీజిల్ ఖర్చులు, డ్రైవర్‌కు రూ.5వేల వేతనం, చిన్నచిన్న మరమ్మతులు ఖర్చులు కలిపి ప్రతినెలా రూ.20వేల వరకు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక కిస్తీల రూపంలో కొనుగోలు చేసిన పంచాయతీలు ప్రస్తుతం వాటిని చెల్లించేందుకు నానా తంటాలు పడుతున్నాయి. చేసేదీ లేక పంచాయతీల్లో ట్రాక్టర్లు పని లేక మూలన పడుతున్నాయి. ఫలితంగా ట్రాక్టర్లతో చెత్తను తరలించే పరిస్థితులు ప్రస్తుతం పల్లెల్లో లేకుండా పోయాయి.

పాఠశాలకు టీవీ, గ్లాసుల పంపిణీ



సత్తుపల్లిరూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): తాను పనిచేసిన పాఠశాల అభివృద్ధికి సాయం అందించడం సంతృప్తిని ఇచ్చిందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు భీమిరెడ్డి నాగిరెడ్డి అన్నారు. మండలంలోని రేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన శనివారం పదవీ విరమణ సందర్భంగా విద్యార్థులకు రూ.31వేల విలువైన లెనోవో కంప్యూటర్‌తోపాటు సుమారు 80మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి దంపతులను విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, ఏఏపీసీ ఛైర్మన్, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు.

ఆలయానికి ఛత్రం బహూకరణ

వైరా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లపూడిలో ఉన్న శ్రీపులిగొండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన దాతలు ఛత్రం(గొడుగు)ను బహూకరించారు. నందిగామకు చెందిన పసుమర్తి సాయిచరణ్, వెంకటసాయి శృతి దంపతులు ఈ ఛత్రాన్ని ఆలయానికి శనివారం అందజేశారు. బోనాల వీరభద్రరావు, నిఖిల్, కృష్ణారావు, రాధాకృష్ణమూర్తి, రవీంద్రకుమారి, పుల్లారావు, ప్రభావతి పాల్గొన్నారు.

పత్తి, వరి పంటలను పరిశీలించిన ఏడీఏ

ముదిగొండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో పత్తి, వరి పంటలను మధిర వ్యవసాయశాఖ ఏడీఏ విజయ్‌చంద్ర శనివారం పరిశీలించారు. నానోయూరియా వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. సాగు ఖర్చులు తగ్గించే విధానం, వరి మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం బెంగాలీ వరినాటు పద్ధతిని పరిశీలించారు. ఏవో సరిత, ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

మధిర రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం దెందుకూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం శ్రీరామ్‌నగర్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పారామెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ దోమలు కుట్టకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశిబిరంలో జ్వరలక్షణాలు ఉన్న వారికి రక్తపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో బి.వెంకటేశ్వర్లు గ్రామాన్ని సందర్శించి వైద్య, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో టీఎల్ఎన్.శాస్త్రీ, వైద్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సానియా

కొణిజర్ల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్ సానియా రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకపుడి లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ఆదివారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే అండర్-16 రాష్ట్రస్థాయి పరుగుపందెంలో సానియా పాల్గొననున్నది. ఖమ్మంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన అండర్-16 పరుగుపందెంలో 600 మీటర్ల విభాగంలో సానియా ద్వితియస్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి అర్హతసాధించింది.

'గ్రేస్' ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగుల పంపిణీ



నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ వెంకన్న

బోనకల్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఖమ్మం గ్రేస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చొప్పకట్లపాలెం, చిరునోముల తదితర పాఠశాలల్లో చదువుతున్న 600 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులను ఎస్ఐ పొదిలి వెంకన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రేస్ సంస్థ నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయంగా ఎస్ఐ అన్నారు. దాతృత్వం చాటిన గ్రేస్ సంస్థ బిషప్ జాకబ్‌కు ఎస్ఐతోపాటు ఉపాధ్యాయులు, సీజీఎం సూపర్‌వైజర్ ఎర్నెస్ట్‌పాల్, నరేష్, మోహన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ముదిగొండలో భట్టి పర్యటన

ముదిగొండ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు తెలిపారు. కమలాపురంలో నిర్మించనున్న గోదాములకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.